అమృతాంజనీవారి
తామరమందు
Amrutanjan
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

300784

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 334 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 11-3-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

భూసంస్కరణలు ప్రవేశపెట్టడానికి ఏర్పాట్లన్నీ సిద్ధం

వచ్చే సమావేశంలో బిల్లు ప్రతిపాదిస్తామని రెవెన్యూ మంత్రి వెంకటరావు ప్రకటన

పాకిస్తాన్ ప్రతినిధివర్గం 7 వ రాష్ట్రపతిని దూచారు.

ఆంధ్రలో కౌలుదార్లు చెల్లించే మక్తా తగ్గించేందుకుకూడా శాసనం

హైదరాబాదు, మార్చి 10: ఆంధ్రప్రదేశ్ శాసన సభ వచ్చే సమావేశంలో భూమి సంస్కరణల బిల్లు ప్రవేశపెట్టడానికి ఏర్పాట్లన్నీ సిద్ధంగా ఉన్నాయని ఇవాళ భూమి శిస్తు పద్దు ఖర్చు మొత్తానికి శాసనసభ అనుమతిని కోరుతూ రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు తెలిపారు. భూమిశిస్తు సంస్కరణ సంఘ నివేదిక అందడంతోనే ప్రస్తుతం ఉన్న తారతమ్యాలను తగ్గించడానికి చర్య తీసికొంటామనికూడా ఆయన తెలిపారు.

భూమిశిస్తు పద్దుక్రింద రు 163 లక్షల 11 వేల రూపాయలు, జిల్లా పరిపాలన, ఇతర ఖర్చుల క్రింద రు 822 లక్షల 84 వేల రూపాయలు, కౌలు పద్దు క్రింద రు 74,20,800 జమీందారులకు పరిహారము పద్దుక్రింద రు 18 లక్షల 75 వేలు మంజూరు చేయాలని శాసనసభలో రెవెన్యూ మంత్రి ప్రతిపాదించారు. శాసనసభ సమావేశానికి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో శ్రీ వెంకటరావు ఇలా అన్నారు. "వచ్చే శాసనసభ సమావేశములో భూమి సంస్కరణ బిల్లు ప్రవేశపెట్టడానికి దైవకృపవల్ల ఏర్పాట్లన్నీ సిద్ధంగా ఉన్నాయి. భూమిపన్ను సంస్కరణకు కూడా ఒక సంఘాన్ని నియమించాం. వారి నివేదిక రావడంతోనే, ప్రస్తుతం ఉంటే తారతమ్యాలను తగ్గించడానికి చర్య తీసికొంటాము."

ఆంధ్రలో మక్తాత్యాగం

"ఆంధ్రజిల్లాలలో భూస్వాములకు రైతు ఇస్తున్న మక్తా నూటికి ఏభైశాతం ఉంది. ఇది చాలా హెచ్చు అని భావించినందువల్ల, అంతిమ తీర్పుగా దాన్ని తగ్గిందబోతూ బిల్లు నేడు తున్నాం. తెలంగాణాలో కలెక్టర్ల అనుమతులు లేకుండా, స్టాండ్ ఫీజు లేకుండా జరిగిన భూమి అక్రమాలు జరగకుండా చేయాలని ఆందోళన ఉంది. దాని విషయంలో ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసికోగలదు. పర్వేస్ సెటిల్మెంట్ అయిపోయాక జమీందారులకు మిగిలిన పరిహారము పత్రాలలో ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ విషయంలో కూడా ప్రభుత్వం త్వరలో నే నిర్ణయం తీసికొంటుంది."

ఒకేవిధానమైన గ్రామోద్యోగ పద్ధతి

"ఆంధ్రజిల్లాలలో గ్రామోద్యోగులకు విచారణసంఘంవారు సిఫారసు చేసిన జీతాలు ఇచ్చారు; ఇతరవిషయాలు ఆలోచనలోఉన్నాయి. వాటికి సంబంధించికూడా ఒక నిర్ణయానికి రావలం. తెలంగాణా గ్రామోద్యోగులకు వతందారీపద్ధతి ఉంది.

(3 వ పేజీ చూడుడు)

యుగోస్లేవియా ప్రధాని శ్రీ టిటోతో కలసి న్యూఢిల్లీ వచ్చినప్పుడు ప్రధాని శ్రీ నెహ్రూ, రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రభృతులు ఆయనకు పాలం విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

ఆర్థికాభివృద్ధికి కావలసిన ద్రవ్యం

వ్యాపారస్తులను పీల్చి పేయరాదని హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 10: ఆర్థికాభివృద్ధికి కావలసిన ద్రవ్యాన్ని సేకరించటంలో దేశంలోని వ్యాపారస్తులను పీల్చి పిప్పిచేయకుండా, వారు లాభాలు ఆర్జించేవిధంగా ధనాన్ని రాబట్టాలని, భారతి వాణిజ్య, పరిశ్రమల మండలుల సమాఖ్య 81 వ వార్షిక సమావేశానికి అధ్యక్షతవహిస్తూ, యీ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బాబూ భాయ్ యమ్. చిన్నాయ్ చెప్పారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న పన్నుల విధానం, వ్యాపారస్థులకు బాగా సహకారంగా ఉన్నదంటూ, యీపన్నులు, చోరత, కాన్వతి ఉన్నవారిమీద పడుతున్న స్థితికి మనవి చేస్తున్నట్టు చెప్పారు. యీ రోజుల్లో యీగుణాలు బాగా ఆరోగ్యకరమనిగూడా శ్రీ చిన్నాయ్ వ్యక్తం చేశారు.

దేశంలోని కొన్నిప్రాంతాల్లోజరుగుతున్న విధంగా, ఒక రెండు పలుకుబడి పోతుకొనిపోయి ద్వేషభావాలు దాన్ని రెచ్చిగొడుతూవుండగా పారిశ్రామిక సమాజం అంటూ ఉపన్యాసాలివ్వటం నిష్ప్రయోజనమని శ్రీచిన్నాయ్ వ్యక్తం చేశారు.

దేశీయ పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి, వేరువేరు సుండలాలకు ఒక అవకాశాన్ని కల్పించేవిధంగా ఏర్పాటుచేయాలని, వీటిలో కొన్నిటిని వ్యాపారస్థులు నిర్వహించే పరిస్థితి వుండదని వీరన్నారు.

మాజీకేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, వి దేశీయ పోయిన్ని రాబట్టటంలో విశేషంగా కృషిచేసినందుకు, కొన్నిబహుమతులు అర్పించారు.

వివిధదేశాలు మనకు యిస్తున్న సహాయంతో, రెండవ ప్రణాళికలోని ప్రధాన కార్యక్రమాన్ని మాత్రమే గాకుండా, అందులో చాలాభాగాన్ని ఆచరించవచ్చునని సమాఖ్య అధ్యక్షుడు తెలియజేశారు. అయితే దీనికి దేశంలో తగినంతద్రవ్యం సమకూడాలన్నారు.

రాజ్యాంగాన్ని సవరించి ఇంగ్లీషును అధికారభాషగా నిలపాలి

అఖిలభారత దేశభాషా మహాసభ అభ్యర్థన

కలకత్తా, మార్చి 9: అఖిలభారత దేశభాషా మహాసభవారు, రాజ్యాంగ చట్టాన్ని సవరించి ఇంగ్లీషును అధికారభాషగా శాశ్వతం చెయ్యవలసిందంటూ నేడు ఒక తీర్మానం చేశారు.

ఈసభ నేటితో ముగిసింది. విశ్వ ఇవ్వాళ్ళ, రెండురోజులు జరిగింది. సమావేశంలో పలు అమోదించిన తీర్మానంలో ఈ అంశాలు కూడా వున్నాయి. (1) ఇంగ్లీషును నిరవధికంగా అధికారభాషగా గుర్తించాలి. (2) అందుకోసం రాజ్యాంగాన్ని సవరించాలి. (3) భాషల విషయంలో ముందు తీర్పులవారు తమ ఇచ్చిన నిర్ణయాలు చెసేందుకు వీలుగా ఈ సవరింపుజరగాలి.

మద్రాసునుంచి ప్రతినిధిగావచ్చిన శ్రీ ఏ. సుబ్బయ్య ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. చర్చలను ముగిసారీమూన్ చక్రవర్తి రాజగోపాలాచారి ఇలా అన్నారు: "హిందీని అధికారభాషగా ప్రకటించడం హిందీయేతరులపై వారి ఇష్టాన్ని, అభిమానాన్నిబట్టి బరి కూడదు. హిందీభాషేతర ప్రాంతి జనం ఇదం ఏమిటో తెలుసుకుని, దాని ప్రకారం పదు చు కోవాలి. ఈ హిందీ ఉద్యమంలో చేరి కాంగ్రెస్ శాసనమే పోతోంది. అసలు ఈ ఉద్యమంలో కాంగ్రెస్ చేరడమే తప్పు; అది అట్లా తప్పుచేస్తోందనే, నేను, సర్వసంగాలు వదులుకొని ఇంట్లో కూర్చున్నవాణ్ణి, బయటికి వచ్చాను. ఇప్పుడు కాదు. క్రీస్తుశకం 2000 సంవత్సరాలవరకు కూడా హిందీని గూర్చి ఎవ్వరూ మాట్లాడేందుకు వీల్లేదు. హిందీ అధికారభాషగా ఈలోగా అవుతుందంటూ గడువులు పెడితే ఒప్పుకోము."

ఈసభవారు మొత్తం ఒక 12 తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాలలో విదేశీ గౌహతికాంగ్రెస్ తీర్మానాన్ని విమర్శించారు. దేశంలోఏదొక్క ప్రాంతీయ భాషను అధికారభాషగా ప్రకటించకూడదు. అట్లా ప్రకటిస్తే, ప్రజలలో అశాంతి, అసంతృప్తి పెరుగుతాయి. ఇంతకీ హిందీ ఒక ప్రాంతీయ భాష. దాన్ని జాతీయభాషఅంటే ఎట్లాగు. దాన్ని జాతీయభాషఅంటే, దేశంలో ఐకమత్యం దెబ్బతినిపోతుందని ఈతీర్మానాలలో పేర్కొన్నారు.

అధ్యక్షోపన్యాసం

ఈసభలకు మద్రాసునుంచి వచ్చిన డా॥ రత్నస్వామి అధ్యక్షత వహించారు. ఈయన ప్రసంగంలో "హిందీ రాజ్యం" మీద లైవ్ మాటలు కొన్ని వచ్చాయి. హిందీని అధికారభాషచేసే యివకులకు దెబ్బతినులుతుందని ఈయన అన్నారు. అదెబ్బతినకుండా చూడడానికి ఉద్ధరించడానికి శ్రీ రాజగోపాలాచారి విడుదలకుముందుకు వచ్చినట్లుగూడా డా॥ రత్నస్వామి తెలియజేశారు. హిందీని అధికారభాషగా ప్రకటిస్తే తమ మంటివారిళ్ళు తొలిపడిపోతారని, అట్లా ఒకర్ని నిందపరిచే భావను బలపరిచేందుకు ఒకరిమీద దుర్దడానికి ప్రయత్నించవద్దని ఈయన కోరారు.

కల తెలుగువున్న తిమిరులు ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో మాట్లాడుతూ శ్రీరాజగోపాలాచారి హిందీని గూర్చి ఇలా మాట్లాడారు. అసలు హిందీ అనేది దేశవాళీ మాటకాదు. పురాతన పారశీకులు, అరాబిక్ భాషతో కలుపుకొని ఉర్దూ అన్నారు. ఇంగ్లీషులోవున్న శాస్త్రీయ గ్రంథాలను హిందీలోకి తర్జుమా చెయ్యాడానికి పూనుకుంటే ఎన్నో తప్పులు వస్తాయి. శాస్త్రంలో తప్పులుపడితే, ప్రాణాలుపోతాయి. ప్రామాణిక మైన భాష అంటూ దేశంలో పుట్టేలోపలు, ఎన్నో భూర్జపత్రాలు ఈ తర్జుమాల వల్ల జరిగిపోతాయి. శాస్త్ర విజ్ఞానాన్ని తర్జుమా చెయ్యడం పొగడు. అని ఏ భాషలో వున్నాయో, ఆ భాషలోనే వాటిని చదువుకోవాలి. భాషతో శాస్త్ర విజ్ఞానము, శాస్త్ర విజ్ఞానంతో భాష పెరిగాయి. హిందీ అటువంటిదికాదు.

"హిందీని కొబ్బరి కాయ జగా తయారుచేసి దేశంలో అమ్మాలని చూస్తున్నారు. ఈ హిందీవాదులు వారింజరపండులో మటి కలిపి, కొబ్బరి చిప్పలోపోసి అతికించి, తెస్తున్నారు. చిప్పలు కదిలేంగా వుంటున్నాయి. పగలకొట్టేసరికి, లోపలిరసం ఒలికిపోయి నేలపాలై పోతోంది.

దేశంలో ప్రజాస్వామ్య దగ్గరనుంచి ప్రభుత్వ కార్యదర్శులదాకా అందరికీ హిందీవచ్చు. మంత్రులసంగతి నేను మాట్లాడను. వారు ప్రభుత్వంలో భాగం కారు. ఇక ప్రభుత్వంలో భాగమైన అందరిచేత హిందీని మాట్లాడించాలంటే వారిని, ఆ హిందీని, తిక్కన ప్రపంచం స్థాయికి తెచ్చేసరికి 2 వేల ఏళ్ళు పడుతుంది.

హిందీవారికి పద్దు, పద్దు, తెలియడం లేదు. వారికి తు న్నాదం అధికమైపోయింది. ఇంగ్లీషుస్థానంలో హిందీని స్థాపించాలనడం కొరడం ఎంతమాత్రం కొదగు. అది అశాస్త్రం.

చచ్చి బ్రతికిన స్త్రీ

పూణా, మార్చి 10: మూర్ మహపూర్ అనే గ్రామంలో 70 ఏళ్ళ స్త్రీ క్రితం రాత్రి మరణించింది. అంతా అలాగే అన్నారు. తీరా పల్లకీమానికి తీసుకొని బయలుదేరుతుండగా, దారిలో ఆమె లేచి కూర్చొని, 'నేను బ్రతికి ఉన్నాను' అని కేకలు పెట్టింది.

ఈ సంఘటనకు అంతా విస్తుపోయి, వెంటనే ఆమెను పాడె మీదనుంచి క్రిందికి దింపారు.

ఇత్తెహాద్ సంస్థపై చర్య

అవసరమైనప్పుడు తీసుకొంటామని ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, మార్చి 10: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవ్వాళ శాసనసభలో ప్రభుత్వం ముస్లిమ్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ చర్యలను పరిశీలిస్తున్నారనీ అవసరమైనప్పుడు గట్టి చర్య తీసుకోవటానికి వెనుకాడరనీ చెప్పారు.

అల్పసంఖ్యాక ప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నల పరంపరకు సమాధానాలు ఇస్తూ ఇటీవల ముస్లిమ్ ఉద్యమకారులు, మునిసిపులలో పదిలు జరిపి ఆధిక్యంగా సమకూరి వున్నారంటూ మునిసిపులకు లోన చేసుకున్నారని, రాజకీయాల్లో పాల్గొని వారి ఆర్థిక స్థితిని బాగు చేయటానికి ముస్లిమ్ కృషి చేస్తుందని తెలుపుతున్నారనీ ముఖ్యమంత్రి అన్నారు.

నగరంలో తిప్పు ముస్లిమ్ ఇంకా కాలేదనీ, నగరంలో కూడా వారంటే భిన్నాభిప్రాయాలున్నాయని కూడా చెప్పారు.

కాలుమండి విడుదలై నగరంలోవున్న వారంగల్లులో రజాకార్ నాయకుడు శ్రీ కాశీంరజ్వీ ముస్లిమ్‌కు ప్రాతినిధ్యం చేసినమాట వాస్తవమేనని, అది ఎంతో కాలం నిలవదనీ, ముస్లిమ్ నాయకులు వారిగా వ్యవహరించగలరని అశిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

మంత్రులెవరూ ఈసంస్థ సభలకు వెళ్ళలేదు

ప్రభుత్వ మంత్రులెవ్వరూ ఇత్తెహాదుల్ సమావేశాలకు హాజరు కాలేదనీ, ఆర్థికమంత్రి శ్రీ గోపాలరావు ఇత్తెహాదుల్ సమావేశానికి వెళ్ళలేదని చెప్పారని కూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఏవి ఉద్యోగులు ఇత్తెహాదుల్‌కు మద్దతుగా వుంటున్నారో స్పష్టంగా ప్రభుత్వానికి తెలిపితే వారిపై తగిన చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

కాశీంరజ్వీ నాయకుడు చేసిన అరాచకాలు బలం చేకూర్చేందుకు ముస్లిమ్ రాజ్యాంగా పనిచేస్తున్న సంగతి తెలుసునా అనే ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వకుండా దాటేశారు.

శ్రీ బి. రామకృష్ణ రావు, శ్రీ పి. వి. నరసింహారావు వేసిన ప్రశ్నకు పురస్కరించుకొని అన్నిపక్షాల పక్షాలనుండి

(3 వ పేజీ చూడుడు)

ముఖ్యమంత్రి అన్నారు.

రైలు చార్జీలపై పన్నులో పురపాలక సంఘాలకు వాటా ఇవ్వాలని అభ్యర్థన

ఆంధ్ర పురపాలక అధ్యక్షుల మండలి తీర్మానాలు

హైదరాబాదు, మార్చి 9: రైల్వేచార్జీలమీద విధించే పన్నులవల్ల వచ్చే ఆదాయం పూర్తిగానైనా, లేదా కొంత భాగంకాని భారత ప్రభుత్వం పురపాలక సంఘాలకు పంచిపెట్టాలని కోరుతూ ఆంధ్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలి సర్వసభ్య సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

"ఈపన్ను భారత రాజ్యాంగదటం 7 వ షెడ్యూలు మొదటి పట్టికలో 89 వ భాగంగా ఉన్నదనీ, ఇది స్థానిక సంస్థల ఉపయోగార్థమై ఉద్దేశింపబడినదనీ, సుంకాల పరిశీలక సంఘము, స్థానికసంస్థల ఆర్థిక పరిశీలన సంఘము. ఈ పన్ను ఈ లక్ష్యంతోనే ఉపయోగించబడలేదని నిధారణ చేశారనీ ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

వృత్తివ్యాపారాలపై పన్ను

పంచవర్షాలకు రి పందల రూపాయల గరిష్టం ఆదాయంచేసే వృత్తులమీద, వ్యాపారాలమీద పురపాలక సంఘాలు పన్నులువిధించడానికివీలుగా భారతప్రభుత్వం రాజ్యాంగదటం 6 వ నిబంధనను సవరించాలని కోరుతూ ఈ సమావేశంలో వేరొక తీర్మానం ఆమోదించారు.

పురపాలక సంఘాల పరిహద్దులలో ఉన్న కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ఆస్తులపై పన్నువిధించే హక్కు పురపాలక సంఘాలకు కల్పించడానికి వీలుగా దీనికి సంబంధించిన చట్టాలు సవరించాలని కూడా కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ వేరొక తీర్మానం ఆమోదించారు.

పురపాలక చట్టాల సమన్వయం

మరో ఐదారునెలలు పట్టుందని మంత్రి వెల్లడి

ఆంధ్ర రాష్ట్రంలో పంచాయితీల చట్టాలన్నీ క్రోడీకరించి తయారుచేసిన బిల్లు ముసాయిదా ప్రజాభిప్రాయ సేకరణకోసం మేమూనంలో ప్రకటింపబడుగలదని స్థానిక స్వపరిపాలనశాఖ మంత్రి శ్రీ కొ. బ్రహ్మానందరెడ్డి, ఈ వేళ ఇక్కడ, ఆంధ్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలి సర్వసభ్యసమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు. ఆంధ్రదేశం అంతటినించి 286 గురు పురపాలక సంఘాధ్యక్షులు సమావేశానికి హాజరయినారు. మండలి అధ్యక్షులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"ప్రభుత్వం పంచాయితీలకు, జిల్లా బోర్డులకు సంబంధించిన చట్టాలన్నీ క్రోడీకరించి సమన్వయపరచడానికి ప్రథమ ప్రాముఖ్యం ఇవ్వవలెనని పంకన్నించాగు. ఇందుచేత చట్టాల సమన్వయంలో ఆలస్యం అయింది. ప్రస్తుతం వ్యయ కాళ అనే కే ప్రభుత్వ కాళల చట్టాల సమన్వయంలో నిమగ్నులయి ఉన్నారు. ఇందుచేత పురపాలక సంఘాల చట్టాల సమన్వయం ఇంకా అయిదారు నెలలు పట్టవచ్చును.

"ప్రజలకోసం ధర్మంగా పాలనాన్నలు కలిగించడానికి అన్నివిధాలా ఆదాయాలు పెంపొందింపజేసుకోవడం పురపాలక సంఘాల ముఖ్య కర్తవ్యం.

మంచినీటి సరఫరా అభివృద్ధి చేసి, తద్వారా, పురపాలక సంఘాలు తమ ఆదాయం అభివృద్ధి పొందించుకోవచ్చును. అందుచేత పురపాలక సంఘాలు తమకు అనుకూలమయిన పథకాలు గుర్తుపొందించుకోవాలి. తెలంగాణాలో అమలులో ఉన్న చట్టాలు ఆంధ్ర ప్రాంతానికి అనువర్తింపజేసి ఆ ప్రాంతాలలో కూడా ఆక్రాయి పన్ను విధింపవచ్చును.

"పురపాలక సంఘాలపరిపాలన సామాన్యం పెంపొందించడానికి కూడా చాలా అవకాశం ఇది తెలుసు వచ్చిన

(4 వ పేజీ చూడుడు)

గర్భిణి స్త్రీ దారుణ హత్య: ఇద్దరు పసిపిల్లలు సహా

త్రివేంద్రం, మార్చి 9: ఇక్కడికి 17 మైళ్లలోని మన్నుత్తుకారానుండి ఒక గర్భిణి స్త్రీని, అయిదేళ్లు, మూడేళ్ల ఇద్దరు పిల్లలను నరికి చంపివేసినట్లు వార్తమానం చేరింది.

పోలీసు నివేదికలను బట్టి మృతురాలి, ఇరువురు పిల్లల దాన్లోపల్ కత్తిపోట్లు తగిలి హంతకుడు గాయపరిచినట్లు తెలుస్తోంది. మృతురాలి ఇల్లును ఆమె మామగారి ఇంటిని తగులపెట్టినట్లు కూడా తెలిసింది.

మృతురాలి భర్తగు హంతకుడికి జరిగినపోట్లాట ఫలితమే నిన్న ఉదయం జరిగిన ఈసంఘటనకు కారణమని పోలీసువర్గాల ద్వారా తెలుస్తోంది. హంతకుడిని పోలీసులు అరెస్టుచేశారు.

నూతన గవర్నరు శ్రీ ఓబుల్ రెడ్డి మద్రాసు పురపాలక సంఘాధ్యక్షులకు ఒక రేడియో కార్యక్రమం జరిపారు.

రైలు ప్రమాదంలో 45 మంది మరణం

రియోడిజెనెరో, మార్చి 9: రియోడి జెనెరో శివార్లలో గతరాత్రి సంభవించిన రైలు ప్రమాదంలో 45 మంది మరణించినట్లు, 20 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది.

బెంగాల్ కెమికల్‌వారి

గోల్డెన్ అమ్లా

తలనూనె

దాని శ్రేష్ఠత, సువాసన పోటీలేనివి. పుష్కలముగా శిరోజములను పెంచుటకు ప్రశస్తమైనది.

●

నేటినుండి వాడడం మొదలు పెట్టండి. పెద్ద పాపు లన్నిటిలోను దొరకును.

బెంగాల్ కెమికల్

కలకత్తా - బొంబాయి - కాన్‌పూర్, మద్రాసు స్టేటు డిస్ట్రిబ్యూటర్లు:- మెసర్సు. ఆర్. ఎర్. గొండర్ & కంపెని, 59, బందరువీధి, మద్రాసు.

ఆంధ్ర స్టేటు డిస్ట్రిబ్యూటర్లు:- మెసర్సు. సత్యనారాయణ ఫార్మసీ, విజయనగరం & కుమ్మరివీధి, విజయవాడ-2

అమ్మకమునకు

158" వీల్ బేస్ గలిగి, పనిచేయుటకు వీలుగానున్న ఫోర్డులారీలు అమ్మకమునకు కలవు. వివరములకు:

ది గేరేజ్ లిమిటెడ్, 1 స్ప్రింగ్ హౌజెస్‌రోడ్, జి. టి. మద్రాసు."

టెండరు నోటీసు

రు. 5700/ లుకు ఎస్టిమేటు చేయబడిన ఆఫీసు బిల్డింగు నిర్మించుటకు టెండర్లు యీ ఆఫీసుకు 20.3.58 లోపుగా అందేటట్లు పంపుటకు కోరడమైనది. టెండరు ఫారములు వగైరాలు రు. 2/- లు చెల్లించిన పొందవచ్చును.

ప్రెసిడెంటు, పంచాయితీబోర్డు పుందూరు.

కాకినాడశాఖా కాలువ, తూర్పుగోదావరి.

నోటీసు

గుంటూరుజిల్లాకోర్టులో

O. P. 240/1957

పిటిషనరు: దుద్దెంపూడి సాంబయ్య.

రెస్పాండెంట్లు: పోపూరి అనంతమ్మ, 2 హనుమయ్య.

పొలపర్రు గ్రామంలోని శ్రీ జారసింహ్య హైస్కూలు ట్రస్టీలలో చనిపోయిన ముద్దన రామయ్యగారిస్థానే ముద్దన వెంకటప్రసాద్‌ను ట్రస్టీగా అపాయింటు చేయిందమని పై నెంబరున పిటిషన్ ది 14-3-58 రోజున వాయిదా వేయబడియున్నది. ఆక్షేపణ లున్నవారు వాయిదా రోజు పగలు గం॥ 10 లకు పయి కోర్టువారి యెదుట హాజరయి మనవి చేసుకోవలెను.

జె. పురుషోత్తమశాస్త్రి,
పిటిషనరు అడ్వకేటు.

సింధియా

మద్రాసు/రంగూన్

m. v. "సోనావటి"

12-3-58 బయలుదేరును.

మధ్యాహ్నం 3 గంటలనుండి నెం. 4 పడమటి రేవునందు నౌకా ప్రవేశ లాంఛనములు ప్రారంభమగును.

నౌక సా॥ 5 గంటలకు రేవువదలును.

వివరములకు:
ఏజెంట్లు:

కే. పి. వి. షేక్ మహమద్ కాదర్ & కంపెనీ,
41, లింగిచెట్టువీధి, మద్రాసు-1.
తంతి: "JALANATH"
టెలిఫోన్ నెం: 4972.
డాక్ ప్యాసెంజరు బ్రోకర్లు:
పి. ఎస్. సత్యకీ తింబిమాలిక్ & కం॥
83, అంగప్పనాయకన్ వీధి, మద్రాస్-1.
తంతి: "PEACE"; ఫోన్: 5249

భారత్‌లో నూనెశుద్ధి కర్మాగారాలకు సహాయం

రష్యా రుమేనియాల సంసిద్ధత

న్యూఢిల్లీ, మార్చి 1: అస్సాంలో ప్రభుత్వరంగంలో నూనెశుద్ధి కర్మాగార నిర్మాణంలో భారతప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి రుమేనియా సిద్ధంగా వున్నదని రుమేనియా ప్రధానమంత్రి శ్రీ ఛివుస్తోమ్‌కా మాట ఇచ్చినట్లు తెలుస్తున్నది.

భారతదేశంలో నూనెశుద్ధి, ఔషధోత్పత్తి తదితర కర్మాగారాలనిర్మాణానికి సహాయంచేసేఅంశాన్ని సోవియట్ యూనియన్ ఆలోచిస్తున్నట్లు రష్యా పార్లమెంటరీ ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ పవెల్ లొబానోవ్ చెప్పారు.

నేడు కేంద్ర పనాజసంపదలమంత్రి శ్రీ కె. డి. మాలవియా, రుమేనియా ప్రధానమంత్రి శ్రీ స్టామకాలు కలుసుకు మాట్లాడారు. రాష్ట్రపతి భవనంలో శ్రీ సోమకా విడిదిలో ఈ మంతనాలు జరిగాయి. విరిద్దరు బాదాపు ఒకగంట సేపు మాట్లాడుకున్నారు. రుమేనియాలో మన రాయబారి శ్రీ కె. ఎన్. కోహ్లా గూడా ఇందులో పాల్గొన్నారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి తమకేమి ఎటువంటి సహాయం చేయగలదో గూడా ఆయన వివరిస్తూ స్పష్టమైన ప్రతిపాదనలు చేసినట్లుగూడా అభిజ్ఞులు తెలుపుతున్నారు.

శ్రీ సోమకా ప్రతిపాదనలను, ఇప్పుడు భారతీయ తైలనిపుణులు పరిశీలిస్తున్నారు. మనదేశంనుంచి శ్రీ సోమకా ప్రయాణం అయి వెళ్లేలోగానే, ఈ సంగతిని ఎటో అటు తేల్చివేస్తారని తెలుస్తున్నది.

శ్రీ సోమకా భారతదేశంలో 15 రోజులపాటు పర్యటిస్తారు.

ప్రభుత్వరంగంలో రెండు నూనెశుద్ధి కర్మాగారాలను స్థాపించాలని భారత ప్రభుత్వం నిర్ణయం చేసుకొనివుంది. ఇందులో ఒకదాన్ని అస్సాములోను, రెండోదాన్ని బీహారులో బరౌనీలోను నెలకొల్పుదామని గూడా తేల్చుకోవడం జరిగిపోయింది. అస్సాంలో నూనె నుత్పత్తి ఎత్తి, ఈ కర్మాగారాలకు అమ్మనిమితం బర్మా నూనెకంపెనీతో ఒప్పందాన్నిగూడా వ్రాసుకొని, 50 కోట్ల రూపాయల పెట్టుబడితో, ఒక కంపెనీగూడా ఏర్పాటు చేశారు. అస్సాంలో నెలకొల్పబడే నూనెశుద్ధి కర్మాగారం. ఈ నూనెలో కొంతి భాగాన్ని శుద్ధిచేస్తుంది.

రష్యా ప్రతినిధివర్గ నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 8: భారతదేశంలో నూనె శుద్ధి, ఔషధోత్పత్తి కర్మాగారాల నిర్మాణానికి సహాయంచేసే విషయమై రష్యా ఆలోచిస్తున్నట్లు రష్యా పార్లమెంటరీ ప్రతినిధివర్గనాయకుడు శ్రీ లొబానోవ్ వెల్లడించారు.

ప్రభుత్వం, భారీపరిశ్రమలకు, గనుల తవ్వకానికి అవసరమైన యంత్రాలను తయారుచేయటంలో వివిధ పాధాన్యతగిని తగువిధంగా వ్యవస్థీకరించి-తద్వారా దేశంయొక్క ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పటిష్ఠంచేయటానికి, యీ ఉభయదేశాలమధ్య దినదినాభివృద్ధి కొందుతున్న, ఆర్థిక సహకారం దోహదం కల్పిస్తున్నదని వీరన్నారు.

పదకొండుమంది సభ్యులుగల యీ రష్యా పార్లమెంటరీ ప్రతినిధివర్గం, దేశంలో మూడువారాలపాటు పర్యటించింది.

పంచవర్ష ప్రణాళికలోని వివిధ ప్రాజెక్టుల నిర్మాణం, ముఖ్యంగా భారీ-సంగాల్, మైథాన్ డామ్, వివిధ విద్యుచ్ఛక్తి కర్మాగారాలు, భిలాయ్ ఉక్కుకర్మాగారం, తమను అమితంగా ముగ్ధుల్ని గావించిందని, యీ బృందం నాయకుడు శ్రీ లొబానోవ్ తెలిపారు. పిటిఅన్నట్లోను, భారతి ఆర్థికవ్యవస్థకు మహత్తర భవితవ్యంఉన్న సూచనలు కనుపిస్తున్నాయన్నారు.

'ప్రతిపక్షమూగూడా, ఏదో ఒకవర్గంయొక్క భావాలను వ్యక్తీకరిస్తుంది. మా దేశంలో మాకు ఒక్కటే పక్షం ఉన్నది. పరస్పర వైరాలు పోటీలుపడే వర్గాలు కూడ అక్కడ లేవు. దీనివల్ల ప్రజల ఆశయాలను, లక్ష్యాన్ని పొసుకూలం చేయటానికి మా పార్లమెంటుకు వీలౌతుంది. మా పార్లమెంటు మంత్రులను, వాయకులను తూర్పార బట్టుతుంది. అయితే యీ విమర్శ ఆ వ్యక్తిని పార్లమెంటు నుంచి తొలగించి, ఆ స్థానాన్ని కాజేద్దామనే దృష్టితో కాకుండా ఆ వ్యక్తి చేసిన తప్పులను సరిదిద్ది, మొత్తంమీద మా కృషిని అభివృద్ధి పరుచుకోటానికి దోహదం కల్పిస్తుంది. సుప్రీం సోవియట్‌లో (రష్యా పార్లమెంటు) ముఖ్యమైన బిల్లులను తిదితిరగ చర్చలను చర్చించేముందు, వీటి ముసాయిదాలను పత్రికలలో వివిధ అంతస్థులలోను ప్రజలు వివరిగా చర్చిస్తారు. గత సంవత్సరం ఆర్థిక చర్చల విషయంలో ప్రజలు చేసిన విమర్శలు, సూచనలను సుప్రీం సోవియట్ ఆమోదించింది.

అంతర్జాతీయంగా యిప్పుడున్న ఉద్రిక్త పరిస్థితిని యింకా తగ్గించేందుకుగాను సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన అధినాయక సమావేశాన్ని భారతదేశంలాంటి శాంతికాముక దేశాలు సమర్థించాయి.

తాము పర్యటించిన చోటల్లా భారతీయులు యిచ్చిన అతిథ్య సత్కారాలకు శ్రీ లొబానోవ్ కృతజ్ఞత తెలిపారు.

సోవియట్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం, భాక్రా-నంగాల్, మైథాన్, చితిరంజన్, సింద్రి కర్మాగారాలు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, కొచిన్ షిప్‌యార్డులు, ఎలోరా-అజంతా వద్దగల వ్యవసాయ క్షేత్రాలు, ఆగ్రా, జైపూర్, అజంతాలవద్దగల చరిత్రాత్మక స్థలాలను సందర్శించారు. వీరు రేపు బయలుదేరి సోవియట్ యూనియన్‌కు వెళ్లిపోతున్నారు.

గ్రామీణ వైద్యశాలలు

తెలంగాణాలోకూడా ఏర్పాటు

హైదరాబాదు, మార్చి 7: ఆంధ్ర ప్రాంతంలోవలె, తెలంగాణాలో కూడా ప్రతి తాలూకాలోను ఒక గ్రామీణ వైద్యశాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆరోగ్యమంత్రి శ్రీ కె. గోపాలరెడ్డి ఈ వేళ శాసనసభలో తెల్పారు.

ఇప్పుడు ఉన్న గ్రామీణ వైద్యశాలలు అధికంగా ఆయుర్వేద వైద్యుల అధీనంలోనే ఉన్నందున, ఈ వైద్యశాలలలో ధనుర్వాయువు చికిత్సకు వసతులు కలిగించటం క్షేమకరంకాదని ప్రభుత్వం భావించిందనీ, అందువల్ల వీటికి విమాన్ని విరిచివేటకాలు మందులు కానీ, ధనుర్వాయువును నిరోధించే టీకాలు మందులు కానీ సరఫరా చెయ్యటం లేదనీ, శ్రీ గోపాలరెడ్డి, శ్రీ శేషాద్రి ప్రశ్నకు సమాధానంగా తెల్పారు. ఎల్. ఐ. ఎం; జి. సి. ఐ. ఎం. పరీక్షలయంగు ఉత్తీర్ణులైనవారు, పనిచేస్తున్న గ్రామీణ వైద్యశాలలకైనా ఈ మందులను సరఫరా చేస్తారా? అని శ్రీ శేషాద్రి ప్రశ్నించారు. ప్రస్తుతం టీకాలు మందులు తాలూకా కేంద్రాలలో ఉన్న ఆస్పత్రులకు సరఫరా అవుతున్నాయనీ, అందువల్ల వాటిని గ్రామీణ వైద్యశాలలకు సరఫరా చేయ నవసరం లేదనీ మంత్రి చెప్పారు.

తాలూకా కేంద్రాలలో ఉన్న ఆస్పత్రులు కొన్ని కొన్ని గ్రామాలకు 80 లేక 90 మైళ్లు దూరంలో ఉన్నాయనీ, పాము కాటువేసినవారి చికిత్సకు ఈ టీకాలు మందులు చాలా అవసరమనీ, అందువల్ల వీటిని కనీసం ఎం. బి. బి. ఎస్. డిగ్రీ పొందిన వైద్యులున్న గ్రామీణ వైద్యశాలలకైనా సరఫరా చెయ్యాలనీ డా॥ ఎ. బి. నాగేశ్వరరావు సూచించారు. ఇలాంటి వైద్యశాలలకు ఆ మందులు సరఫరా చెయ్యటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని శ్రీ గోపాలరెడ్డి హామీ ఇచ్చారు.

ఈ సంవత్సరం ఆంధ్ర ప్రాంతంలో 47 గ్రామీణ వైద్యశాలలు మంజూరు అయ్యాయని మంత్రి తెల్పారు.

జూరిచ్‌కు తాతాప్రయాణం

బొంబాయి, మార్చి 7: ఎయిరిండియా ఇంటర్నేషనల్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ జె. ఆర్. డి. తాతా నేడు ఇక్కడినుండి విమానంలో జూరిచ్‌కు బయలుదేరారు

1957 లో జీవిత భీమా వ్యాపారం

దక్షిణాదిన మంచి ప్రోత్సాహం

బొంబాయి, మార్చి 7: 1957 లో జీవిత భీమాసంస్థ 281 కోట్ల రూపాయలకు పట్టాలు జారీచేసినట్లు 1958 ఫిబ్రవరి 28 వరకు లభ్యమైన అంకెలద్వారా తెలుస్తోంది.

ఈ రు. 281 కోట్ల కొత్త వ్యాపారంలో 276 కోట్ల వ్యాపారం దేశంలోనూ, మిగిలింది విదేశాలలోనూ జరిగింది. 1957 లో జారీచేసిన 7,93,168 పట్టాలలో 7,88,138 భారతదేశంలో జారీ చేశారు. మిగిలినవి విదేశాలలో జారీ అయినవి.

ఈ అంకెలను విడుదలచేస్తూ జీవిత భీమాసంస్థ కేంద్ర కార్యాలయం మొత్తం వ్యాపారం మంచి సంవత్సరాలలో ప్రవేటు కంపెనీలు చేసిన వ్యాపారంకంటే రు 28 కోట్లు జాస్తీ అనీ, భారతదేశంలో జరిగిన వ్యాపారమే 1955 వ్యాపారంకంటే రు. 38 కోట్లు ఎక్కువగా వుందనీ వెల్లడించారు. విదేశాలలో వ్యాపారం తగిలా మొత్తంమీద వ్యాపార వృద్ధి ప్రోత్సాహకరమనావుంది. ఈ క్రింది అంకెలవల్ల ఆ విషయం వెల్లడికాగలదు.

సం॥రం	దేశంలో విదేశాలలో		మొత్తం
	రు. కోట్లు	రు. కోట్లు	రు. కోట్లు
1957	275.98	5.40	281.38
1956	187.69	12.59	200.28
1955	238.30	20.38	258.68
1954	236.34	17.65	253.99
1953	155.20	14.66	169.86

ఈ వ్యాపార విమర్శవల్ల ఆంధ్రప్రదేశ్, మైసూరు, సుదరాసు, కేరళ ప్రాంతాలతోకూడిన దక్షిణ మండలంలో వ్యాపారం ప్రోత్సాహకరంగా వున్నట్లు కనిపిస్తోంది. కేంద్ర, ఉత్తర మండలాలలో వ్యాపారపరిశోలు కూడా సంతృప్తికరమైనవి. ఇదివరకు ఈ రెండు మండలాల్లో చూపించినవలసినంత శ్రద్ధ చూపించలేదు. కనుక ఈ ప్రాంతాలలో వ్యాపారాభివృద్ధికి మంచి అవకాశాలున్నాయి.

వివిధ మండలాల్లో జరిగిన వ్యాపారం ఇల్లా వుంది:

మండలం	పటాల సంఖ్య	భీమా మొత్తం
ఉత్తరం	74,738	88.90
కేంద్ర	86,166	85.70
తూర్పు	1,92,159	67.62
దక్షిణం	2,69,508	74.14
పశ్చిమం	1,65,542	64.68
విదేశాలు	5,055	5.40

దీనినిబట్టి దక్షిణాదిన ఎక్కువమంది భీమా చేస్తున్నట్లు తెలియగలదు.

విదేశీ వ్యాపారంలో సగటున భీమా మొత్తం రు. 10,700 లు వుంది. విదేశీ వ్యాపారం క్రమేపి రు 10 లేక 15 కోట్లవద్ద స్థిరపడే అవకాశం వున్నట్లు జీవిత భీమాసంస్థవారు భావిస్తున్నారు.

కావేరువాగు జలాశయ నిర్మాణం

మంత్రి గోపాలరెడ్డిచే శంకుస్థాపన

నెల్లూరు, మార్చి 9: ఉదయగిరి, ఆత్మకూరు తాలూకాల పరిధుల్లో నిర్మింపనున్న కావేరువాగు జలాశయానికి రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కె. గోపాలరెడ్డి ఈ వేళ శంకుస్థాపనజరిపారు.

ఈ నిర్మాణంవల్ల గుండ్లపేడు, పాలకొండ, ఆరవేడు గ్రామాల రైతులకు ప్రయోజనం కలుగుతుంది. బాదాపు 600 ఎకరాలభూమి సాగు అవుతుంది. ఈ పథకాన్ని అమలు జరిపేందుకు రు 2,86,680 ఖర్చు చేయవలసి ఉంటుందని అంచనా వేశారు.

ఉదయగిరి తాలూకా నెల్లూరు జిల్లాలోని మెట్టప్రాంతాలలో ఒకటి. వర్షాలపై ఆధారపడి రైతులు పంటలు పండించుకుంటున్నారు. ప్రభుత్వం ఆహారోత్పత్తిని అధికంచేసే ఉద్దేశంతో ఈ జలాశయ నిర్మాణ పథకాన్ని ఇటీవల మంజూరుచేసింది.

ఈ ప్రాంతంలో సంవత్సరానికి సగటున 27 దుసుల వర్షం పడుతుంది. ఈ వర్షమైనా అస్థిమితం. అతివృష్టి, అనావృష్టివల్ల పంటలు సరిగా పండటంలేదు. కావేరువాగుకు వచ్చే నీరు వరదలుగా వస్తుంది. రోజువారీ ప్రవాహంకన్నా, వరదలలో వచ్చేనీరు ఎక్కువగా ఉంటుందికాబట్టి, ఆనకట్ట నిర్మించటం కంటే జలాశయం నిర్మించటం అవసరమని భావించారు. పనిపూర్తికాగానే జలాశయంవల్ల సంవత్సరానికి 800 టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా పండుతాయని అంచనా వేశారు. సాగుక్రిందకువచ్చే 600 ఎకరాలపై లెక్కచూచినట్లయితే, యీ పథకాన్ని అమలు జరిపినందువల్ల ఎకరానికి రు 470 ఖర్చుకాగలదని తేలింది. (స్వ. వి.)

శ్రీ పెల్లేటి గోపాలకృష్ణారెడ్డి సోదరి వివాహం

నెల్లూరు, మార్చి 6: శాసనసభ్యులు శ్రీ పెల్లేటి గోపాలకృష్ణారెడ్డి తమ తృతీయ సోదరి చి॥ సౌ॥ సుదర్శనమ్మను శ్రీ బల్లపరెడ్డి వెంచురామిరెడ్డి ద్వితీయ పుత్రుడు చి॥ సురవారెడ్డికిచ్చి వైభవంగా వివాహంచేశారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ జె. వి. నరసింగరావు, శ్రీ సంజీవయ్య ప్రభృతి కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి ప్రభృతి ప్రముఖులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

విద్యార్థులఅభిరుచిని బట్టి విద్యావసతులు

సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు సలహా

తిరుపతి, మార్చి 7: తమ అభిరుచులేమిటో తెలుసుకోకుండా చాలామంది విద్యార్థులు సాంకేతిక విద్య కోసం ఎగబడి తరువాత వచ్చే కష్టాలపాలవనీ, విశ్వ విద్యాలయాధికారులు ఈ విషయాన్ని గురించి, వృత్తివిద్యా కళాశాలలో ప్రవేశంకోరే విద్యార్థుల అభిరుచులను పరీక్షించేందుకు మన సైద్ధాంతిక శాస్త్ర శాఖను అభివృద్ధి పరచాలనీ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు శ్రీ సి. వి. డి. మూర్తి సలహా చెప్పారు.

శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ ప్రథమ వార్షికోత్సవ సభకు అధ్యక్షుడుగా వహిస్తూ శ్రీ మూర్తి నిన్న ఈ సూచన చేశారు.

పాలిటెక్నిక్ ప్రధానాధ్యాపకుడు శ్రీ ముత్తుకృష్ణుడు సభికులను స్వాగతం చెప్పి, వార్షిక నివేదిక అందజేశారు. కళాశాలలో కావలసిన పరికరాల ఏర్పాటుకు లక్షరూపాయలు, విద్యార్థి వసతిగృహ నిర్మాణానికి ఆరు లక్షలరూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందనీ, ఆకర్షణీయమైన జీతాలు ప్రకటించడంవల్ల ఆరుగురు అధ్యాపకులు లభించలేదనీ ఆయన వివరించారు. వివిధ వ్యాయామ క్రీడల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ సి. వి. డి. మూర్తి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ ఎం. వి. సుబ్బారావు వందన సమర్పణం చేశారు. (స్వ. వి.)

సాంకేతిక పరీక్షల సమన్వయం

రాష్ట్ర సాంకేతిక విద్యామండలి నిర్ణయం

హైదరాబాదు, మార్చి 8: ఆంధ్ర ప్రాంతంలోని సాంకేతిక డిప్లమా పరీక్షల మండలి, పూర్వ హైదరాబాదు ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ నిర్వహించే పరీక్షలను సమన్వయంచేసే పద్ధతిని కిందటివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర సాంకేతిక విద్యామండలి ఆమోదించింది. సమావేశానికి విద్యాశాఖ మంత్రి అధ్యక్షత వహించారు. సాంకేతిక పరీక్షల, పరిశోధన కార్యాలయాలను పరిశీలించి ఆమోదించారు. సంవత్సరానికొకసారి స్నాతకోత్సవం జరిపి డిప్లమాలనుఇచ్చే యేర్పాటుకు అనుకూలంగా నిర్ణయించారు. కేంద్ర విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ మృతికి సంతాపం ప్రకటించారు.

సింగరేణి గనుల అభివృద్ధికి పథకాలు

పట్టణ కాంగ్రెసు విజ్ఞప్తి

కొత్తగూడెం, మార్చి 4: ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అందజేసిన ప్రకారం, సింగరేణిగనులలో బొగ్గు ఉత్పత్తిని అధికం చెయ్యటానికి, అనువు జరపవలసిన పథకాలకోసం వెంటనే ధనం మంజూరు చేయవలసిందని పట్టణ కాంగ్రెసు సంఘం 2 వ తేదీన సమావేశమై కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఈ పట్టణంలో చిన్న పరిశ్రమలను ప్రోత్సహించేందుకు, వ్యవసాయోత్పత్తిని అధికం చేసేందుకు, విద్యుచ్ఛక్తి శాఖ ద్వారా అవసరమైనంతే విద్యుచ్ఛక్తిని సరఫరా చెయ్యాలనీ, ఇక్కడ ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పటానికి వ్యవసాయాధికారులు సంసిద్ధంగా లేరు కాబట్టి, సహకార పద్ధతిని దానిని ఏర్పాటు చెయ్యాలనీ సమావేశం అర్థించింది. పట్టణంలో పారిశుద్ధ్యవసతులను అభివృద్ధి పరచాలని కూడా విజ్ఞప్తి చేయడమైనది.

సంఘ సూతన కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు: అధ్యక్షుడు - శ్రీ ఎస్. వెంకటేశం; ఉపాధ్యక్షులు - శ్రీయుతులు ఎస్. కె. శ్రీనివాసన్, నిలియంకెరి, కె. రాఘవులు, కార్యదర్శులు - శ్రీయుతులు ఎ. సూర్యనారాయణ, గులామ్‌గౌస్; కోశాధికారి - శ్రీ రామేశ్వర్; కార్యవర్గ సభ్యులు - శ్రీయుతులు ఎం. రాజారావు, వి. రామచాదం, ఎ. ఎస్. ఎస్. సుప, వి. లక్ష్మీనారాయణ, టి. ఎస్. రెడ్డి, వి. రామచంద్రరావు, వథానియల్, జి. కిమ్మయ్య, వి. కస్తూరీబాయ్. (స్వ. వి.)

"గ్రామవైద్య" శిక్షణ పథకం రద్దుచేయాలి

ఆయుర్వేద పట్టభద్రుల సూచన

విజయవాడ, మార్చి 7: గ్రామవైద్యులకు శిక్షణఇచ్చే పథకం ఇక రద్దుచేసి, వారిలో తిరగకుల (గ్రేడ్) వారి విధిజనపద్ధతి ప్రవేశపెట్టాలని శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదకళాశాలపట్టభద్రుల సంఘం నిన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. 100 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీ అజాద్, శ్రీ పాంబయా శ్రీ మృతికి విచారం వెలిబుచ్చారు. నూతన అధ్యక్షుడు, కార్యదర్శులు గ, శ్రీ రాయణ, శ్రీ కే. యన్. శాస్త్రి, ఎన్నికైనారు.

పురపాలక సభ్యుల ముఖ్య కర్తవ్యాలు

ఖమ్మం పౌరస్వాగతానికి శ్రీ పట్టాభి సమాధానం

ఖమ్మంమెట్టు, మార్చి 8: ప్రతి సమావేశానికి తప్పక హాజరుకావడం, దర్శనీయాంశాలతో బాగా పరిచయం కలిగివుండటం, ప్రజల శ్రేయస్సు దృష్టిలో నుంచుకుంటూ వ్యాయమని నమ్మిన దానికి పోరాడటం, ఈ మూడు పురపాలక సభ్యులకుండాల్సిన ముఖ్యలక్షణాలని శ్రీ పట్టాభి సీతారామయ్య నిన్న పురపాలకులు సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానంగా చెప్పారు.

శ్రీ చిర్రవూరి లక్ష్మీనరసయ్య స్వాగతపత్రం చదివారు. శ్రీ పట్టాభి మాట్లాడుతూ సభ్యులు ఒకటి ప్రతిపాదించడం, తరువాతి దానికి విరుద్ధంగా చర్చించడం, అలవాటని అన్నారు. ఇందుకు కారణం పార్టీ రాజకీయాలని కొందరు చెసే విమర్శలను తాము అంగీకరించమని, సభ్యులే పార్టీలను రూపొందించుతారుగాని పార్టీలు సభ్యులను తయారుచేయవని అన్నారు. సభ్యులు ధైర్యంగా బాధ్యతలు నెత్తిన వేసుకోవాలిగాని సమావేశాలకు కూడా రాకుండా ఏమీ పట్టనట్లు ఊరుకోవడం మంచిది కాదన్నారు. నీటి సరఫరా ముఖ్యమని పౌరులు, పథకాలకు ప్రతిపురపాలక సంఘం ముఖ్యస్థానం ఇవ్వాలని సూచించారు. స్థలాల దురాక్రమణ తిప్పివేయవలసిందన్నారు.

శ్రీ లక్ష్మీనరసయ్య వందన సమర్పించారు.

రాజమండ్రికి మంత్రి భగవంతరావు రాక

రాజమండ్రి, మార్చి 7: రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి శ్రీ ఎ. భగవంతరావు పశ్చిమ గోదావరిజిల్లాలో పర్యటన కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని నిన్న ఇక్కడకు వచ్చారు. పుర ప్రముఖులు, ఉద్యోగులు, ఆయనకు ప్రయాణీకుల భవనంవద్ద స్వాగతం చెప్పారు.

ఈ ఉదయం సబ్ కలెక్టరు శ్రీ వాయర్ వెంటరాగా, మంత్రి జిల్లా వాణిజ్య పారిశ్రామిక ప్రదర్శనాలయాన్ని సందర్శించారు. సంస్థ స్థాపకుడు శ్రీ వెన్నెటి సత్యనారాయణ శ్రీ భగవంతరావుకు స్వాగతం చెప్పి, అక్కడ ఉన్న వేర్వేరుశాఖలను చూపించారు. తిరుపతి దేవాదాయశాఖ సహాయకమిషనర్ శ్రీ రెడ్డిశోరిశెట్టి, మంత్రి కోటిలింగాల ఘట్టం వద్దవున్న శ్రీ ఉమాకోటిలింగేశ్వరస్వామిని సందర్శించి, ఆలయ నిర్వహణను గూర్చి తెలుసుకున్నారు. అక్కడనుంచి కౌశికాల మిల్లును చూచేందుకు వెళ్ళారు. మిల్లు కార్మికులసంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. చంద్రశేఖరం, శ్రీ భగవంతరావుకు పూలహారం వేశారు. మేనేజరు శ్రీ కె. కృష్ణమూర్తి మిల్లుకు సంబంధించిన వివరాలను తెల్పారు.

అనంతరం శ్రీ భగవంతరావు, శ్రీ ఎం. మునీశ్వరరావు స్వయంగా నిర్మించుకుంటున్న "పైలట్ ఫ్యాక్టరీ"ని, సెంట్రల్ టైలుని చూచారు. శ్రీయుతులు డి. వెంకట్రామారావు, ఎస్. పోతిరాజు, కె. వెంకటసుబ్బయ్య (పభృతులుకూడా మంత్రివెంట ఉన్నారు. (స్వ. వి.)

షష్టిపూర్తి తర్వాత మెట్రిక్ పరీక్ష

వారణాశి, మార్చి 9: కెంకటూరు వాస్తవ్యుడు, 61 ఏళ్ళ హోమియోపతి డాక్టరు వాలిస్ ఆలీ ఆయన ప్రస్తుతం జరుగుతున్న వారణాశి హిందూ విశ్వవిద్యాలయ మెట్రిక్ పరీక్షకు హాజరవుతున్నాడు. ఇంత వయస్సుమీరిన వారెవరు ఇంతవరకు మెట్రిక్ పరీక్షకు కూర్చోలేదు.

ఆయన కోడుకు కెనడాలో వ్యాపారం చేస్తున్నాడు. కుమార్తె కొలరాడో విశ్వ విద్యాలయంలో వైద్య పరిశోధన చేస్తోంది.

దక్షిణాదినుండి పరీక్షకు 19 మందితో కలిసివచ్చిన ఈ డాక్టరు బెంగుళూరులో ట్యూటోరియల్ కళాశాలలో చేరి పరీక్షకోసం తయారైనట్లు తెలియజేశారు.

శ్రీ చిలుకూరి రామమూర్తి శాస్త్రికి సన్మానం

కొవ్వూరు, మార్చి 7: ఆంధ్ర నీర్వాణ విద్యాపీఠంలో సుమారు 17 సంవత్సరాలనుంచి వ్యాకరణ పండితుడుగా పనిచేస్తున్న శ్రీ చిలుకూరి రామమూర్తి శాస్త్రికి వచ్చేనెల 6 వ తేదీన పెద్దఎత్తున సన్మానం జరపాలని ఆయన అభిమానులు నిర్ణయించారు.

దర్శాజీగూడెం ప్రాంత బీమా ఏజంట్ల వినతి

ధర్శాజీగూడెం, మార్చి 6:— జీవితభీమా సంస్థ పాలసీదారులు, జనన తేదీల విషయంలో అధికారులకు నమ్మకం కలిగించటానికి పాటించవలసిన నిబంధనలు చాలా ఇబ్బందిని కలిగిస్తున్నాయనీ, గ్రామ పంచాయితీ అధ్యక్షుల సమక్షంలో పాలసీదారులు ప్రమాణంచేసి తెల్పే తేదీలను అంగీకరించాలనీ ఈ ప్రాంతంలోని జీవిత బీమా ఏజంట్లు ఇటీవల ఇక్కడి సమావేశపై విజ్ఞప్తి చేశారు.

ఆకాశవాణి

బుధవారం, మార్చి 12

హైదరాబాద్ (405.4 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 కె. వా. 7-15 కె. అరుంధతి (విజయవాడనుంచి రిలే) 7-45 క. వా. 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 కర్ణాటక సంగీత పాఠం 8-45 లలితగాత్రి సంగీతం.

మ॥ 12-30 భజన్ 12-50 మ. వా. 1 కన్నడ కార్యక్రమం 1-30 లయ విన్యాసం 1-50 కె. వా.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7 కె. వా. 7-15 గ్రామసీమ 7-30 అమెరికాలో హిందూమతి ప్రచారకులు: ప్రసంగం (మద్రాసునుంచి రిలే) 7-40 ఫిల్మ్ గీతాలు, 8 జాతీపూజ: వాటిన(హైదరాబాదునుంచి రిలే) 8-30ఢిల్లీనుంచి రిలే, 8-50 శాస్త్రీయ సంగీత్ 9 ఆం. వా. 9-15 కె. అరుంధతి 10 కె. లక్ష్మీనారాయణశాస్త్రి: వయోలిన్, 1-30 జాతీ వరణ సూచన ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ) (819.1, మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 కార్యక్రమవివరణ (తమిళం) 7 తుడిప్పాడల్ కళై 7-10 విరామ సంగీతం 7-15 క. వా. 7-15 ట

విద్యుత్ శాఖలో కార్మిక తగాదా

రాయబార సంఘం ఏర్పాటు సూచన

మదరాసు, మార్చి 9: కూలీలు, ఉద్యోగ పరిస్థితులు గూర్చి రాష్ట్ర విద్యుత్ మండలికి, కార్మికులకు మధ్య ఏర్పడిన తగాదాను కొంతకాలంవరకు సామరస్యంగా పరిష్కారమయ్యేందుకు ప్రభుత్వం ఒక రాయబార సంఘం ఏర్పాటును ప్రతిపాదించింది.

కార్మిక కమిషనరు అధ్యక్షుడుగా ఇందులో విద్యుత్ మండలి ప్రతినిధులు కార్మిక ప్రతినిధులు వుంటారు.

విద్యుచ్ఛక్తి మండలి ఈ ప్రతిపాదనకు అంగీకరించినట్లు కూడా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

సి. పి. డబ్ల్యు. డి., మద్రాసు

ఎగిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు, సెంట్రల్ డివిజన్, (వార్తు) సి. పి. డబ్ల్యు. డి., క్లీర్పాటు, మద్రాసు-10, వారు భారతదేశ అధ్యక్షునికి మారుగా సి. పి. డబ్ల్యు. డి., స్టేటు పి. డబ్ల్యు. డి., ఎం. ఇ. ఎస్., రైల్వేలు-వీరిచే ఆమోదింపబడిన కంట్రాక్టర్లనుండి, "గుంటూరులో సైకిల్ షెడ్‌లో చేరి హెచ్. పి. పి.,సు వి పరించుటకు సీలు వేసిన టెండర్లు కోరుచున్నారు. ఎస్టిమేటు మొత్తము రు.62,487 బయానా సొమ్ము రు. 1562 బయానా సొమ్ము చెల్లించినిచో పంపు టెండర్లు నిరాకరింపబడును. అభరు తేది 21-3-58 మll 3 గంll లు. అదేదినం పాll 3-15 కు టెండర్లు తెరువబడును. కంట్రాక్టర్ల పట్టీలో చేరిన దాఖలాలు చూపెటయు, ఇక్కంటాక్టు చెల్లించిన దాఖలాలు చూపెటయు, 20-3-58 తేదీలోగా ఎగిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసునుండిగాని, అసిస్టెంటు ఇంజనీరు సి. పి. డబ్ల్యు.డి. విజయవాడ సెంట్రల్ డివిజన్, విజయవాడవారి ఆఫీసు నుండిగాని, సెటు 1టికి రు 5/-వంతున చెల్లించి, టెండరు ఫారములు, కాంట్రాక్టువరతులు సెటు పొందవచ్చును. ఈసొమ్ము తిరుగురాదు. DA 105 (25)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

ఎంక్వయిరీ నెం. Set/E7/A1/J1/9

"ఉపయోగించిన రైలు పట్టాలకు టెండర్లు" అని కవరుపైన వ్రాయబడిన సీలువేసిన టెండర్లు యీ క్రింది పంతకముదారుచే13-3-58 తేదీ మధ్యాహ్నం 12 గంllలవరకు దాఖలు చేసికొనబడి అదేదినము మధ్యాహ్నం 2 గంllలకు అప్పట్లో హాజరులోనున్న టెండర్లు సమక్షమున తెరువబడును.

కావలసినవాని వివరములు

దరుసైన అడుగుభాగంగల ఉపయోగింపబడిన ఉక్కు రైలుపట్టాలు-నిడుపాటివి 40 పాll, xll 20' 80' పొడవు 10% మాత్రము అరుగుతిరుగులక్రింద త్రుప్పుతోను,త్రుప్పపట్టినిది పైభాలకు కొంచెము యించుమించుగా నున్నవానికికూడా టెండరు పంపవచ్చును. కావలసినది ... 1000 టన్నులు.

1. పై పట్టాలుగలవారు, తమ పేర్లు పద పట్టీలయిచేయగలవారి రేట్లు పంపవలెను.

2. ఆఫర్లకంట టెండరు విలువలో 5% బయానాక్రింద చెల్లించి పొందిన చలాన జతపర్చి పంపవలెను.

ఈ మొత్తము రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా, లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖజానాల్లో, సూపరింటెండింగు ఇంజనీరు, టెక్నికల్ (ఎలెక్ట్రికల్) ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్" వారిపేర జమకటవలెను.

సూపరింటెండింగు ఇంజనీరు.

టెక్నికల్ (ఎలెక్ట్రికల్)

10-2-8 ఏ. సి. పల్లిగార్డ్స్,

హైదరాబాదు.4 ఫోన్: 2604.

మదర్

అగ్గిపెట్టెలు

తయారు చేసినవారు

గవర్నమెంట్ మాచ్ వర్క్స్, పెరంబూరు, మద్రాసు.

మద్రాసు సిటీ, ఆంధ్రప్రదేశ్‌కు సోల్ సెలింగ్ ఏజెంట్లు:

నేషనల్ ప్రాడక్ట్స్ సిండికేట్, 292, టి. హెచ్ రోడ్డు, మద్రాసు-21. ఫోన్: 3189.

టెండరు నోటీసు

ఈ దిగువ పనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్టోర్సు డివిజన్, నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డాన్), లెఫ్టుబాంక్, విజయపురి వార్డు, (వయా) హైదరాబాదు వారిచే 26-3-1958 పాll 3 గంll ల వరకు సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి.

క్రమ సం.	పని పేరు.	పరిమితి.	బయానా సొమ్ము.
1.	మాచర్లలో రైల్వే వేగన్లనుండి సిమెంటు దింపి, నిల్వ చేయుట.	టన్నులు 4,000	రు. 75/-
2.	బారీలవ్వారా మాచెర్ల రైలుస్టేషనునుండియు నూతెర్ల సిమెంటు వర్క్సునుండియు సిమెంటు నాగార్జునసాగర్ లెఫ్టు అండ్ రైట్ కాలువలకు తీసికొనిపోవుట.	15,000	రు. 3000/-

ఈ పనుల పంటము చేసినవారినుండి 12-3-58 నేడు లభయితు రు 2/-లు. సీల్డుటెండర్లు చెల్లించి టెండరు షెడ్యూల్లు పొందవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,

స్టోర్సు డివిజన్, ఎన్. ఎస్. డాన్, లెఫ్టుబాంక్.

రష్యా పారిశ్రామిక ఎగుమతులు

పెట్టుబడిదారీ దేశాలకు యిబ్బడిఅయినట్లు వెల్లడి

మాస్కో: మార్చి 9: 1986 లో పోల్చి చూస్తే, రష్యా, పెట్టుబడిదారీ దేశాలకు క్రిందటిసంవత్సరం చేసిన పారిశ్రామిక సామగ్రి ఎగుమతులు యిబ్బడి అయినట్లు సోవియెట్ వార్తా సంస్థటాస్ ప్రకటించింది.

పూర్వి అరేబియా, ఎమెన్, ఇథియోపియా, న్యూజిలాండ్, సుడాన్ దేశాల వ్యాపారసంస్థలతో ప్రప్రథమంగా వర్తకసంబంధాలు ఏర్పడ్డాయని టాస్ పేర్కొన్నది.

భారతదేశానికి విక్రయించిన నూనె త్రివర్తకపు యంత్రాలు, ఈ జిప్సు, పిరియాలకు పంపిన వడుకు, చేతి యంత్రాలు వీటి అన్నిటిలో ప్రధానమైన పని యీవార్తాసంస్థ వెల్లడించింది.

ఉత్పత్తి రంగంలో చైనా ఘనవిజయం

పార్లమెంటుకు నివేదిక

పెకింగ్, మార్చి 9: 1957 లో పరిశ్రమలలో ఉత్పత్తి బాగా పెరిగినందువల్ల, చైనాకు కావలసిన ఉక్కు అవసరాలలో స్వయంసమృద్ధి, స్వయంపోషకత్వం, ఏర్పడిపోయినటు సోపపతికంగా అంకెలతో సహా నిరూపిస్తూ ఒక నివేదికను చైనా ఉప ప్రధాని, జాతీయ ఆర్థిక మండలి అధ్యక్షుడు శ్రీ పోఇపో పార్లమెంటు ముందు వుంచారు.

1957 లో చైనా ఉక్కు 50 లక్షల టన్నుల ఉత్పత్తి అయింది 1956 లో కంటే ఇది 7 లక్షల 80 వేల టన్నులు అధికం.

1957 లో చైనాలో, సగటున రోజు విడిచి రోజుకు ఒక్కొక్క ప్రాజెక్టు చొప్పున, కొత్త ప్రాజెక్టులు ఎన్నో పూర్తి అయినాయి.

ఈ నివేదికలో 1957 లో యితర రంగాలలో సాధించిన ఉత్పత్తిలక్ష్యాలు గూడా సవివరంగా ఉటంకితం అయి వున్నాయి:

(1) బొగ్గు—129,200,000 టన్నులు. 1956 లో కన్నా 18,260,000 టన్నులు ఎక్కువ.

(2) దుక్క ఇనుము— 5,000,000 టన్నులు. 1956 లో కన్నా 1080000 టన్నులు అధికం.

(3) నూనె—1,500,000 టన్నులు. 1956 లో కన్నా 600,000 టన్నులు ఎక్కువ.

(4) కాలిధాన్యాలు – 185,600,000 టన్నులు. 1956 లో కన్నా 195000 టన్నులు హెచ్చు.

(5) ప్రతి—1,640,000 టన్నులు. 1956 లో కన్నా 195000 టన్నులు పెరుగుదల.

(6) విద్యుచ్ఛక్తి–19,000,000,000 కిలో వాట్లు. 1956 లో కన్నా 2,400,000,000 కిలోవాట్లు అధికం.

ఒకనెలలో గ్రహం నివేదిక

న్యూయార్కు, మార్చి 9: సమితి ప్రతినిధి డాక్టరు ఫ్రాంక్ గ్రాహం ఇటీవల తాము భారతి పాకిస్తాన్ దేశాలలో జరిపిన పర్యటనఫలితాలు నివేదిక రూపంలో తయారుచేయ్యడానికి, నివేదిక భద్రతాసంఘానికి సమర్పించడానికి మూడువారాలుగాని ఒక నెలలోజాలుగాని పట్టవచ్చునని సమితి అభిజ్ఞవర్గాలు నేడు అన్నారు.

డాక్టరు గ్రాహం నిన్న న్యూయార్కు చేరుకోగానే నివేదిక రచనాప్రయత్నంలో నిమగ్నులయినారు.

పరిష్కారమార్గానికై భద్రతాసంఘం పరామర్శం ఏర్పాటుచెయ్యడానికి ముందుగా, భద్రతామండలి సభ్యులు ఈ నివేదిక పరిశీలించడానికి కొంత వ్యవధి తీసుకోవడం జరగవచ్చునని ఈ అభిజ్ఞవర్గాలు అన్నారు.

హైదరాబాదు నగరంలోని పాయం కళాశాల తెలుగు సాంస్కృతి సమితి వార్షికోత్సవం ఇటీవల కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతను జరిగింది. విద్యార్థులు "తెఫాన్ నాటిక ప్రదర్శించారు. కాసవసభ్యుడు శ్రీ కల్లూరి సుబ్బారావును కూడా చిత్రంలో చూడవచ్చు.

హరిజనాభ్యున్నతికి, అస్పృశ్యతా నివారణకు ఇతోధిక కృషి

కాలాన్ని పూర్తిగా వినియోగించే కార్యకర్తల జట్లు ఏర్పర్చాలని పంత్ సూచన

గ్వాలియర్, మార్చి 9: హరిజనులు, తదితర నిమ్నజాతుల అభ్యున్నతికి, తమ కాలాన్ని పూర్తిగా వినియోగించి శక్త్యుత్సాహాలతో పనిచేయగల కార్యకర్తల జట్లను ఏర్పాటుచేయటం అవసరమని, దళితజాతుల సమితి 15 వ వార్షికోత్సవానికి ప్రారంభోత్సవం జరుపుతూ, దేశీయాంగ మంత్రి పండిత గోవిందవల్లభపంత్ చెప్పారు.

ఇతర సమస్యలవలె కాకుండా యిది మానవత్వానికి సంబంధించిన సమస్యగనీ, దానిని ఆదేవిధంగా దర్శించాలని వీరు కోరారు. ఈ విషయంలో పాగీ ప్రసేయం లేకుండా అందరి సహకారం అవసరమని మంత్రి స్పష్టంచేశారు.

ఈ కార్యకర్తల జట్లు గ్రామాలకు వెళ్లి ప్రజలు అంటరానితనానికి స్వస్తి చెప్పేటట్లు వారిని ప్రేరేపించాలన్నారు.

ఈ సమావేశానికి శ్రీ యన్. యస్. కర్లోల్కర్ అధ్యక్షత వహించారు. మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్, రాష్ట్ర మంత్రులు, యీ సమావేశానికి వచ్చిన వారిలో ఉన్నారు. రైల్వేమంత్రి శ్రీ జగ్ జీవన్ రామ్ ప్రధాన అతిథిగా యిందులో పాల్గొన్నారు. మధ్యప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ గణేశ్ రామ్ అనంత్ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి దాదాపు అయిదువందల మంది ప్రతినిధులు యీ సమావేశానికి వచ్చారు.

'ఈ సమావేశానికి వచ్చిన సాంఘిక కార్యకర్తలు తాము నిర్వహించవలసిన పనిని క్రమంగా మదింపు చేసుకొని, సంవత్సరానికి అంతిమం ఒక పథకాన్ని తయారు చేసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుంచి, ఎంత ద్రవ్యం అవసరమయ్యేదీకూడా వీరు అందజా వేసుకోవాలి. ఈ కార్యక్రమాన్ని అమలు జరుపడంలో తాము స్వయంగా ఎంతవరకు కృషిచేయగలిగేదీకూడా వీరు నిర్ణయించుకోవాలి' అని పండిత పంత్ తెలిపారు.

తిరువాతి రామ్ కావస్ సభలలోను, పార్లమెంటులోను, యీ జాతులకు ప్రత్యేకించిన స్థానాల విషయమై ప్రస్తావించి, యీ పద్ధతిని 1962 వరకు ఎట్లాగూ కదిలించేది లేదన్నారు. తిరువాతి యీ విషయం వచ్చినప్పుడు అప్పటి పరిస్థితులనుబట్టి పరిశీలించవలసి ఉంటుందన్నారు. ఈజాతులవారు స్వయంగానిలదొక్కుకోగలస్థితికివచ్చింది లేనిదీఅప్పుడేవిచారించాలని దేశీయాంగ మంత్రి తెలియజేశారు.

ఈ జాతుల ప్రజలు సంఘం మొత్తం మీద తాము ఆచరించవలసిన విధులు ధర్మాలను విస్మరించరాదనికూడా వీరు హెచ్చరించారు.

హరిజనులు, నిమ్నజాతులు అసహిష్ణుతలేకుండా, ప్రజలంతా సంఘటన ప్రణాళిక ఆచరణలో ప్రభుత్వంతో సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

నల్లజండాల ప్రదర్శనలు

ఇంతకుముందు, పండితపంత్, శ్రీ జగ్ జీవన్ రామ్ ప్రభృతులు సభాస్థలికి వచ్చే సమయంలో ప్రజాసోషలిస్టు పక్షం, మరో మధ్యప్రదేశ్ పక్షానికి చెందిన సుమారు వెయ్యిమంది స్వచ్ఛంద సేవకులు, పసుపుపచ్చని బాడ్జీలు ధరించి 'జగ్ జీవన్ రామ్ వెళ్లిపో', 'వెలితజాతుల సమితి ప్రజాప్రతినిధిసంస్థ కావాలి' అని నల్ల కెండాలతో ప్రదర్శనలు జరిపారు.

తిరువాతి శ్రీ జగ్ జీవన్ రామ్ ప్రసంగిస్తూ, హిందూమతము, సర్వమతాలను తమలో ఆకళింపుజేసుకొని, సమాన భావంగల మతమనీ, అయితే తిరువాతి కొన్ని చెడుగులు అందులో ప్రవేశించాయనే అన్నారు.

రైల్వే ఖర్చులకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 10. 1958-59 కి రైల్వే ఖర్చుల పద్దులను లోక్ సభ యిచ్చారి మూజువాణి ఓటుద్వారా ఆమోదించింది.

ఈ విషయంలో వచ్చిన కోతతీర్మానాలను అన్నిటినీ సభ నిరాకరించింది.

కాళహస్తి చేనేత శ్రామికకేంద్రం

కొత్త సంస్థ ఏర్పడేవరకు ఉంటుంది

విజయవాడ, మార్చి 8: కాళహస్తిలో ఉన్న సమష్టి చేనేత పారిశ్రామిక కేంద్రాన్ని, కొత్త సంస్థ ఏర్పాటయ్యేవరకు యూనిటయ్యకుండా ఉంచాలని ఆంధ్రచేనేత పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ల మండలి నిర్ణయించిందని సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ. వీరభద్రరావు ఈ వేళ ఇక్కడ ప్రకటించారు.

కాళహస్తిలో ప్రస్తుతం ఉన్న పారిశ్రామిక కేంద్రాన్ని యూనిటయ్యకుండా ఉంచాలని ఈనెల ప్రారంభం నుంచీ పారిశ్రామికులు ఆందోళనచేస్తున్నారు. పదిరోజులక్రితం ఒక పారిశ్రామికుడు కేంద్రం ఎదురుగా నిరాహారదీక్ష వహించాడు. ఈ ఆందోళనను పురస్కరించుకుని రాష్ట్ర చేనేత పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్లు నిన్న యించిందని సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ. వీరభద్రరావు ఈ వేళ ఇక్కడ ప్రకటించారు.

కాళహస్తిలో ప్రస్తుతం ఉన్న పారిశ్రామిక కేంద్రాన్ని యూనిటయ్యకుండా ఉంచాలని ఆంధ్రచేనేత పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ల మండలి నిర్ణయించిందని సంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎస్. మిశ్రా ఈరోజున లోక్ పథంలో చెప్పారు.

శ్రీమతి తారకేశ్వరీసిన్హా ప్రశ్నకు సమాధానం శ్రీ మిశ్రా ఇలా చెప్పారు: ప్రణాళికా సంఘం పునర్నిర్మించడంలో కిరి కాలిక ప్రణాళికారచనకు, శాస్త్రజ్ఞుల సాంకేతికనిపుణుల అంకబలానికి, గణాంక పరిశీలనకు, అంతర్జాతీయ వాణిజ్యానికి అభివృద్ధికి కాలువను కొత్తతళాలు ఏర్పాటుచేయడం జరుగుతుంది.

ప్రణాళికాసంఘ కార్యక్రమాలను క్రమబద్ధం చేయడంకూడా ఈ పునర్నిర్మాణం లక్ష్యం. సంఘంవారి నిపుణులను, విధులను, బాధ్యతలను ఏ విధంగాను మార్పుచేసే తీరులు లేవు.

ఆర్థిక సంబంధమైన ప్రశ్నలూ, ఇతర గణాంక వివరాలు సేకరించేశాఖలను మళ్లుకంగా బలపరచడం జరుగుతుందని కూడా శ్రీ మిశ్రా చెప్పారు.

ప్రణాళికా సంఘ పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, మార్చి 10: ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అవసరాలదృష్ట్యా ప్రభుత్వం జాతీయ ప్రణాళికా సంఘాన్ని పునర్నిర్మించవలసున్నదని ప్రణాళిక శాఖమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. మిశ్రా ఈరోజున లోక్ పథంలో చెప్పారు.

శ్రీమతి తారకేశ్వరీసిన్హా ప్రశ్నకు సమాధానం శ్రీ మిశ్రా ఇలా చెప్పారు: ప్రణాళికా సంఘం పునర్నిర్మించడంలో కిరి కాలిక ప్రణాళికారచనకు, శాస్త్రజ్ఞుల సాంకేతికనిపుణుల అంకబలానికి, గణాంక పరిశీలనకు, అంతర్జాతీయ వాణిజ్యానికి అభివృద్ధికి కాలువను కొత్తతళాలు ఏర్పాటుచేయడం జరుగుతుంది.

ప్రణాళికాసంఘ కార్యక్రమాలను క్రమబద్ధం చేయడంకూడా ఈ పునర్నిర్మాణం లక్ష్యం. సంఘంవారి నిపుణులను, విధులను, బాధ్యతలను ఏ విధంగాను మార్పుచేసే తీరులు లేవు.

ఆర్థిక సంబంధమైన ప్రశ్నలూ, ఇతర గణాంక వివరాలు సేకరించేశాఖలను మళ్లుకంగా బలపరచడం జరుగుతుందని కూడా శ్రీ మిశ్రా చెప్పారు.

ఇత్తేహాద్ ముస్లిమీన్‌పై చర్య

(1 వ పేజీ తరువాయి

అనేక అనుబంధ ప్రశ్నలు వచ్చాయి.

బసవమనయ్య: ఫిబ్రవరి 28 వ తేదీన మాల్వీ అబుల్ సాహెబ్ ఆకసీ చేపలబజారులో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ మార్చి 2 వ తేదీన మజ్లిస్ 'ఘోషారా' (సలహా సంఘం) సమావేశ మౌతుందనీ, అతిరువాతి ఇత్తేహాద్ యొక్క విధానం ప్రకటిస్తామనీ చెప్పారు. రెండవతేదీ సమావేశానికి 38ఘోరాలు హాజరయ్యారు. విధానం ఏమిటో తెలుసుకోవడానికి ఆకసీ ఇంటివద్దకు ఏనిమిదివేల మంది రజాకార్లు వచ్చారని తెలుస్తోంది. ఆ సమావేశంలో రజ్వీ ఇచ్చిన రాజకీయ ధ్యేయాన్ని సాధించడానికి ప్రయత్నించాలని తీర్మానించారనీ ప్రకటించబడింది. రజ్వీకాలంలో 15లక్షల రజాకార్లు ఉండేవారనీ, వారు విజృంభించాలనీ పాకిస్తాన్ ఐడుతూ రజ్వీ చెప్పాడు. తగిన చర్య తీసుకుంటామని ఆంతరంగికశాఖ మంత్రి ఎన్నోసార్లు ప్రకటన చేశారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో చెపుతారా?

ముఖ్యమంత్రి: ప్రమాదకరమైన పరిస్థితులు ఏవీ లేవు. అవసరమైతే తగు చర్యలు తీసుకుంటాము. ఇత్తేహాదు పలుకుబడి నగరంలోనే కాని బయట లేదు. ఇత్తేహాదు అంతే ప్రజలలో సదభిప్రాయం లేదని కూడా తెలుస్తోంది.

జిల్లాల్లో రజాకార్లకు అధికార మద్దతు

పి. వి. రాజేశ్వరరావు: జిల్లాల్లో కూడా రజాకార్లు రహస్యంగా సమావేశ మౌతున్నారని సమాచారం చేరింది. జిల్లా ప్రభుత్వ అధికారులు కొందరు వాళ్ళకు మద్దతు ఇస్తున్నారని తెలుస్తోంది. దీని విషయం ప్రభుత్వం ఏమైనా చెప్పగలరా?

ముఖ్యమంత్రి: ప్రచారం జరిగినే రహస్యంగా జరుగుతోంది ఏమో. ప్రభుత్వానికి ఖచ్చితమైన వార్త ఏమీ రాలేదు. జిల్లాల్లో ప్రభుత్వాధికారులు ఏమైనా సహాయంచేస్తే అది రహస్యంగా చేస్తున్నారనుకుంటాను. అది నిజమైతే తప్పక కఠిన చర్య తీసుకుంటాను. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తే చాలా సంతోషిస్తాను.

శ్రీ పి. వి. రాజేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి "మతకల్లోలానికి ఇటువంటివే కారణం. ముస్లిమన్ కార్యక్రమాలవల్ల హిందువులకు ఏమీ ప్రమాదంవుందని నేను అనుకోను. అల్పసంఖ్యాకవర్గాలకు, ముస్లిం ప్రజలకు బాధ కలుగుతుంది. ముస్లిములకు ఇతరులు సహాయం చేయటంలేదు పరిక్షా ప్రమాదం తెచ్చిపెట్టగోంది. ఇత్తేహాద్ సభ్యులు ఈవిషయంగమనిస్తారని ఆశిస్తున్నాను. తప్పక కఠినచర్య తీసుకుంటాం. కాని తొందరపడి చేసేది లేదు. ఆలస్యంగా చర్య తీసుకొనేది లేదు.

శ్రీ కృష్ణారావుతారాం: ఆంతరంగికశాఖ మంత్రి ఢిల్లీ వెళ్లారు. కేంద్రంతో ఈ విషయం సంప్రదించడానికేనా?

ముఖ్యమంత్రి: ఏమంత్రి ఢిల్లీ వెళ్లినా ఆ మంత్రిశాఖకు సంబంధించిన విషయాలు ఏమిటో మాట్లాడుతారు. మంత్రి ఢిల్లీలో ఏవిషయంపై సంభాషణలు జరుపడానికి వెళ్ళారో ఈ కాపసభ వేదికపై చెప్పలేను.

శ్రీ బసవమానయ్య ప్రశ్నకు సమాధానం చెపుతూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు: "ఎనిమిదివేల మంది ఇత్తేహాదుల్ వాయకుని ఇంటివద్ద సమావేశమైన మాట నిజమే ఇత్తేహాద్ రాజకీయ ఉద్దేశ్యాలతో పనిచేసే తీర్పు లేదు. కాని ఆసంస్థ అన్నిరకాల పిచ్చి పేపాలు పేస్తున్నమాటనిజం మనీరులు పాకిపోయాయని 40 కోట్ల మహమ్మదీయులు తిను వెనుక వున్నారని, ఆ మహమ్మదీయులకు అన్యాయం జరుగుతోందనీ,ఈదేశం తమదేనని ముస్లిములతో చెపుతున్నారట. ఇవన్నీ మాకు తెలుసును"

శ్రీ ఓబులరెడ్డి (కాంగ్రెస్): మాజీ హైదరాబాదు ప్రభుత్వంలో ఇత్తేహాదీలు ఉన్నారు. అక్కడ పక్కనే పాకిస్తాన్ జండా ఎగురవేయటం తిప్పి పేసి, ఆంధ్ర వచ్చినతరువాతనే ముస్లిమాన్ తిరిగి ఏర్పడింది. మీ ఆంధ్ర ప్రభుత్వానికి ముసిమాలీకు ఏమైనా సంబంధం వుందా?

ముఖ్యమంత్రి: శ్రీ ఓబులరెడ్డి ఇంతకాలం తెలంగాణాలోవున్నవారేకదా? మేము విశాలాంధ్ర వచ్చినతరువాతనే వచ్చాం. ఈ విషయాలన్నీ వారికిబాగా తెలియాలి.

యల్లా ప్రకడ సీతారామారావు (కాంగ్రెస్): హైదరాబాద్—కరాచి సంఘం ఒకటి స్థాపించినట్లు భయంకరమైన వార్తలు వస్తున్నాయి ఈ విషయం ప్రభుత్వానికి ఏమైనా తెలుసా?

ముఖ్యమంత్రి: అటువంటి సంఘం వున్నదని నిన్ననే ఎవరో వాళ్లో చెప్పారు, ఇక్కడపిల్లల్ని అక్కడ వారు చేసుకోవడమే గాని అక్కడి పిల్లలిని ఇక్కడి వారికి ఇవ్వటంలేదనే ఈ దక్షిణంలో ఇది స్థాపించబడిందట కేవలం సాంస్కృతిక సంబంధమే అయితే హర్షించదగినదే.

పి. నరసింగరావు: కొందరు మంత్రులు ఇత్తేహాద్ సమావేశాలకు వెళ్ళడం జరుగుతోందని తెలుస్తోంది. అక్కడ ఫోటోలు తీసివారు ప్రచారం చేసుకుంటున్నారటఫలానా సూడియోకి వెళితే అక్కడ ఈ ఫోటోలు దొరుకుతాయని అందరితో చెపుతున్నారట.

ముఖ్యమంత్రి: ఇత్తేహాద్ సమావేశాలకు ఏ మంత్రులు వెళ్ళలేదు. కవిత్వమని, కవితా సమితి అంటే ఒకరిద్దరు మంత్రులు వెళ్ళారేమో ముషాయరాలు అంటారే వాటికోసం వెళ్లివుండవచ్చు. మీరు ఈ విషయంలో సలహా ఇస్తే సంతోషిస్తాం.

ఒక సభ్యుడు: ఆజాద్ సంతాపసమావేశం పేరట గోపాలరెడ్డి ఒక సమావేశానికి వెళ్ళినట్లు తెలుస్తోంది. ఈ విధంగా జరిగితే ప్రజల్లో అపోహలు ప్రబలుతాయి.

ముఖ్యమంత్రి: ఆ సమావేశానికి వెళ్ళలేదని శ్రీ గోపాలరెడ్డి చెప్పారు. నన్ను ఎవ్వరూ దేనికీ పిలవలేదు. నేను వెళ్ళలేదు. నా అభిప్రాయాలతో మిగిలిన మంత్రులు కూడా ఏకీభవిస్తున్నారని విశ్వసిస్తున్నాను.

శ్రీ వై. చిన్నప్పరెడ్డి ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానం చెపుతూ శ్రీ పంజీవరెడ్డి కాశ్మీరు సంగతి తాసేమీ చెప్పలేనన్నారు.

కాశ్మీర్ నాయకుడు శ్రీ షేక్ అబ్దుల్లాకు సహాయం చేయడంకోసం ఇక్కడ రహస్య సమావేశాలు జరుగుతున్నాయట గదాఅని తిరిగి చిన్నప్ప ప్రశ్నించారు.

ఇక్కడి విషయాలయితే సమాధానం చెప్పగలను కాని కాశ్మీరువిషయం తాసేమీ చెప్పలేనని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ లోగా సభాపతి, ప్రశ్నోత్తరాల కాలం ముగిసిందని చెప్పడంవల్ల ఈ విషయం సమాప్తి చేయవలసి వచ్చింది.

భూమి సంస్కరణలు

(1 వ పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ అంతటా ఒక విధానమైన గ్రామాద్యోగపద్ధతి అమలు చేసే లోపల కొన్ని సౌకర్యాలు ఇచ్చే విషయం ఆలోచనలో ఉంది."

భూస్వామి భూమిని అమ్మవచ్చునా?

"నేను తెలుపబోయే భూమి సంస్కరణల, భూమిపన్ను సంస్కరణల సందర్భంలో ప్రయోజనకరమయిన మార్పులను చేయాలని గౌరవ శాసన సభ్యులను కోరుతున్నాను. భూమి సంస్కరణల విషయంలో మనం దాదాపు పాతిక ప్రశ్నలు జాగ్రత్తగా ఆలోచించాలి. కొలు పద్ధతి ఉండాలా, లేదా? స్వంతభూమిగల ఆసామీలకు ఇచ్చేటటయితే ఎట్లావుండాలి? భూస్వామి భూమి అమ్మవచ్చునా? రైతు భూమిని చేతులు చేయవచ్చునా? రైతునుండి భూభాగం దు సొంతసాగుకు ఎంతభూమిని తీసికోవచ్చు? కౌలుకు కల పరిమితి ఎంత? న్యాయమైన శిస్సుఏది? సిరిరూపమైన హక్కులు ఎలాఉండాలి? స్వంతిసాగుకు భూమి ఎంత వదలవచ్చు? సొంతిసాగు అంటే శరీరపరిశ్రమ ఎంతచేయాలి? కుటుంబక్షేత్రం అంటే ఎంత? కుటుంబానికి ఎంతభూమి ఉండాలి? గరిష్ఠప్రమాణం ఎంత? మిగులుభూమి పంపకం ఎట్లా చెయ్యాలి? సమపరిహారం ఎట్లా ఇవ్వాలి? స్త్రీధనం మాట ఏమి? భూములపై ఉన్న అప్పులమాట ఏమి? భూమిని చీలికలు చేసి, పంపకం చేయవచ్చా? సమాధిత్వం సాధించడం ఎట్లా? తారతమ్యాలు తగ్గించడం ఎట్లా? బంజరు, గైరాన్ మున్నగు భూములు ఏ రీతిగా, ఎవరికి పంపకం చేయాలి? చిన్న నీటివనరులు సంగతివిమి? పట్టాచెటిల్మెంట్ అధ్యాక్ష గ్రామాలలోని భూముల సమీకరణ, విభజన ఎట్లా చేయాలి? ఇవన్నీ ఆలోచించి, పరిష్కారం చేసికోవాలి. ఈ సమస్యలు తెలంగాణాకు సంబంధించి కొంతవరకూ సరిష్కారమయ్యాయి. మిగతా చోటకాలేదు. స్వరాజ్యం వచ్చాక అన్ని పద్ధతులలోనూ భూసంస్కరణలు రావాలనీ, అన్ని పద్ధతులలోనూ రైతు స్వామ్యంగోప్పదనీ నిర్ణయం వచ్చింది. ఈమార్పు దౌర్జన్యం లేకుండా బలవంతం లేకుండా జరగాలి మానవహృదయాలలో నుంచి పరిణామం రావాలి. ఇంతవరకూ మనంచేసిన సంస్కరణలలో మన్ను తరతరి అనే మధ్య మనుష్యులను తిప్పించడంలో కొన్నిచోట్ల జరిగింది. ఇది జరగకుండా అంతా చెప్పకుపోవాలి. భూయజమానులకు సవరణపరిహారం ఇచ్చి భూయజమానులను సూటిగా సంతోషపరిచి, రైతులకు కొనుగోలు దారు చేసేటట్లు చేయాలి. ఇవ్వాలి.

టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్.

యీ క్రింద సదువబడిన పనులకు సీలు వేసిన టెండర్లు K. 2 కాంట్రాక్టు ఫారములో శ్రీ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు యింజనీరువారిచే వారి ఆఫీసులో ది 2-4-1958 నేది సాయంత్రము 4 గంllల వరకు తీసికొనబడును. టెండరు డాక్యుమెంట్లకొరకు దరఖాస్తుకు ఆఖరు తేది ది 28-3-1958. మిగతా వివరములకు సూపరింటెండింగు యింజనీరుగారికి దరఖాస్తు పెట్టుకొనవలెను.

పని పేరు	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	ప్రధాన ధరావతు	అదనపు ధరావతు
ఎడమవైపు :—			
1. బుడమేరు నదికి మై % నుండి 2% వరకు వరద కట్ట పోయులకు	రు 2.06	రు 1500/-	రు 1500/-
2. ,, ,, 2/0 నుండి 4/0	2.06	1500/-	1500/-
3. ,, ,, 4/0 నుండి 6/0	2.06	1500/-	1500/-
4. ,, ,, 6/0 నుండి 8/0	2.06	1500/-	1500/-
5. ,, ,, 8/0 నుండి 10/0	2.06	1500/-	1500/-
6. ,, ,, 10/0 నుండి 12/0	2.06	1500/-	1500/-
7. ,, ,, 12/0 నుండి 18/0	2.06	800/-	800/-
కుడివైపు :—			
1. బుడమేరు నదికి మై % నుండి 2/0 వరకు వరద కట్ట పోయులకు	2.06	1500/-	1500/-
2. ,, ,, 2/0 నుండి 4/0	2.06	1500/-	1500/-
3. ,, ,, 4/0 నుండి 6/0

గంటల పంచాంగం

హేమలంబ సం॥ ఫాల్గున బ॥ సప్తమి 1958 మార్చి 11 మంగళవారం సం॥ సప్తమి రా 4-34 అనూ 19-48 వర్జ్యం రా 1-24 ల 8-0 కు. బ॥ అష్టమి మార్చి 12 బుధవారం బ॥ అష్టమి రా 4-9 జ్యేష్ఠ 19-46 వర్జ్యం రా 8-59 ల 5-38 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొనరించిన
పరపర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నది పేయకునికి
పరాయణము పరమధర్మపథమని పెద్దల్
(మహాభారతము)

హేమలంబ సం॥ ఫాల్గున బ॥ సప్తమి
మంగళవారం

పాక్ ప్రధాన మంత్రి అనుచిత ప్రసంగం

వాస్తవిక దృష్టితో సమస్యలను పరిశీలించి, తదనుగుణంగా ప్రవర్తించే అలవాటు పాకిస్తాన్ నాయకులకు లేదు. పాకిస్తాన్‌ను సాధించడానికి ఏ మార్గాలను అనుసరించారో, ఏ విధానాలను అవలంబించారో పాకిస్తాన్‌ను నిలుపుకొనడానికి కూడా ఆ మార్గాలనే అనుసరిస్తున్నారు; ఆ విధానాలనే అవలంబిస్తున్నారు పాకిస్తాన్ నాయకులు. యథార్థ విషయాలను గ్రహించడం, సత్యాన్ని అంగీకరించడం ప్రమాదకరమని వీరి విశ్వాసం. తమ కోరికలు న్యాయసమ్మతము కావని, తమ వాదం ధర్మబద్ధం కాదని వారికి తెలుసును. కనుకనే పాకిస్తాన్ నాయకులు కాశ్మీరుపై తమకే హక్కున్నదని నిరూపించడానికి ప్రయత్నింపక, భారత దేశం కాశ్మీరును అక్రమంగా ఆక్రమించుకున్నదని ప్రచారం చేస్తున్నారు. కాశ్మీరుపై భారత దేశానికి ఏ విధమైన హక్కు లేదని వాదిస్తున్నారు. కాశ్మీరుకు తామే ధర్మకర్తలమని, కాశ్మీరు ప్రజలకు తామే సంరక్షకులమని చెప్పుకుంటున్నారు. ఈ విషయాలను సహేతుకంగా నిరూపించడానికి మాత్రం పాకిస్తాన్ ప్రథమ గవర్నరు జనరల్ జిన్నాగారి మొదలు ఇప్పటి ప్రధాన మంత్రి ఫిరోజ్ ఖాన్ నూన్‌గారివరకు ఎవ్వరూ ప్రయత్నించలేదు. కాశ్మీరు సమస్య అంటూ లేకపోతే పాకిస్తాన్ నాయకులు ఏంచేసేవారో?

క్రిందటి శనివారం పాకిస్తాన్ జాతీయ శాసనసభలో ప్రధాన మంత్రి ఫిరోజ్ ఖాన్ నూన్‌గారు "కాశ్మీరు - భారత దేశం" గురించి చిత్రమైన ప్రసంగం చేశారు. వారికి తెలియకనే కొన్ని యథార్థ విషయాలను, కొన్ని రహస్యాలను వెల్లడించారు. ఐక్యరాజ్యసమితి ప్రణాళికలోని సప్తమ అధ్యాయం క్రింద కాశ్మీరు సమస్యను సమితి సర్వసభ్య సమావేశానికి నివేదించాలని మొన్న మొన్నటి వరకూ పాకిస్తాన్ ప్రభుత్వం విశ్వప్రయత్నం చేసింది. అంతే గాదు. భద్రతామండలి ఈసమస్యను పరిష్కరింపలేదని, కనుక సర్వసభ్య సమావేశానికి ఈ సమస్యను నివేదింపక తప్పదని అటు భద్రతామండలిని, ఇటు భారత దేశాన్ని పాకిస్తాన్ నాయకులు బెదిరిస్తూ వచ్చారు. ఐతే ఇంతవరకు ఏమీ జరుగలేదు. అందుకు కారణాలను పాకిస్తాన్ ప్రధానమంత్రి మొన్న జాతీయ శాసనసభలో వెల్లడించారు. "సమితి ప్రణాళికలోని సప్తమ అధ్యాయం గురించి నేను సమితిలోని ప్రముఖులందరితో సంప్రతించాను. శాంతికి ప్రమాదం లేదని తాము విశ్వసిస్తున్నట్లు అందువల్ల సప్తమ అధ్యాయం క్రింద కాశ్మీరుసమస్యను చర్చించాలనడంవల్ల ప్రయోజనం వుండదని వారు చెప్పారు. భద్రతామండలిలో నేఈసమస్య పది సంవత్సరాలుగా వుంది. సమితి సర్వసభ్య సమావేశం ముందుకుపోతే అక్కడ మరొక పది సంవత్సరాలు పడి వుంటుంది." అని పాకిస్తాన్ ప్రధాన మంత్రి వెల్లడించారు.

ప్రపంచ శాంతికి కాశ్మీరు సమస్య పరిష్కారం అవసరమని, కాశ్మీరు పరిస్థితి ఆసియా శాంతికి ప్రమాదకరంగా వున్నదని పాకిస్తాన్ ఇంతకాలం చేసిన ప్రచారాన్ని సమితివర్గాలు విశ్వసించలేదు. కాగా రష్యా, చైనా ప్రధాన మంత్రులు పాకిస్తాన్ - భారత దేశ ప్రతినిధులు పరస్పర సంప్రతింపుల ద్వారా కాశ్మీరు సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. పాకిస్తాన్‌కు సహాయం చేయడానికి ఈ దేశాలు ఏవీ కూడా అంతగా పట్టించుకోకపోవడమే అసలు చిక్కు అంటూ ఫిరోజ్ ఖాన్ నూన్‌గారు విచారించారు. ఇన్ని దేశాలు ఈ విధంగా పాకిస్తాన్ ప్రార్థనలను, అభ్యర్థనలను ఉపేక్షించడానికి కారణం ఏమిటో విచారించడానికి పాకిస్తాన్ నాయకులు ప్రయత్నించడం లేదు. ఇన్ని విషయాలను వివరించి కూడా పాకిస్తాన్ ప్రధానమంత్రి రాజీమార్గాన్ని అనుసరించడానికి బదులు పశ్చిమ రాజ్యాలను బెదిరించే కార్యాన్ని సాధింపగలమని విశ్వసిస్తున్నారు. కాశ్మీరును భారత దేశం నుంచి తొలగించి పాకిస్థాన్‌కు అప్పగించడంలో పశ్చిమ ప్రజాస్వామిక రాజ్యాలు సహాయపడకపోతే కాశ్మీరులోని ముస్లింలు కమ్యూనిస్టులైపోతారని వారు హెచ్చరిస్తున్నారు. పది సంవత్సరాల తరువాత క్రిందటి సంవత్సరం కాశ్మీరులో జరిగిన ఎన్నికల ఫలితాలను పాకిస్తాన్ ప్రధాన మంత్రి మరిచిపోయినా ప్రపంచం మరిచిపోలేదు. కాశ్మీరులోని ముస్లింల రాజకీయ చైతన్యం గురించి వీరికి అంతటి సదభిప్రాయం వుంటే, వీరి అభిమానానికి ప్రశంసలకు ఇప్పుడిప్పుడు పాత్రమౌతున్న షేక్ అబ్దుల్లాగారు కాశ్మీరులో మతప్రచారం ఎందుకు సాగిస్తున్నారో తెలియదు.

కాశ్మీరు వర్తమాన పరిస్థితి వల్ల శాంతికి ప్రమాదం లేదని సమితిలోని ప్రముఖులు భావిస్తున్నారు గనుక ఆ పరిస్థితిని మార్పుచేయడం అవసరమని పాకిస్తాన్ నాయకులు భావిస్తున్నారు. ప్రభుత్వంపై తిరుగుబాటుచేయవలసిందిగా కాశ్మీరు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. భారత దేశం పాకిస్తాన్‌పై యుద్ధానికి ఆయుధబలాన్ని వృద్ధిచేసుకుంటున్నదని ఆరోపణలు చేసి పాకిస్తాన్ ప్రజలను భారత దేశంపై యుద్ధానికి ప్రోత్సహిస్తున్నారు. పాకిస్తాన్ సైనిక బలగానికి నాలుగైదు రెట్లు అధికంగా భారత దేశం సైనిక బలాన్ని వృద్ధిచేసుకున్నట్లు ఆరోపించిన పాకిస్తాన్ ప్రధాన మంత్రి రెండు దేశాల జనాభాను, విస్తీర్ణాన్ని పోల్చి చూడలేకపోయినారు. సైనికబలాన్ని, యుద్ధ నిర్వహణ శక్తిని వృద్ధిచేసుకోవడం ద్వారానే కాశ్మీరు సమస్యను పరిష్కరించుకోవలసి వుంటుందని, కనుక పాకిస్తాన్‌కు ఈనాడు అవసరంగా కావలసింది ఆయుధాలు గాని ఆహారధాన్యాలు కావని ప్రధాన మంత్రి ప్రకటించారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో పతనమైన నియంతృత్వాలూ ఈ నినాదంమీదనే ఏర్పడి అంతవరకూ వర్ధిల్లినవి. ఈ చరిత్రను ఫిరోజ్ ఖాన్ నూన్‌గారు విస్మరించినా పాకిస్తాన్ ప్రజలు విస్మరించియుండరు. ఈ సమస్యను ఫిరోజ్ ఖాన్ నూన్ గారు త్వరలోనే పరిహరించగలరు.

ఒప్పందాన్ని అమలు చేస్తామని ప్రకటించాలి

ప్రభుత్వానికి తెలంగాణా మహాసభ అభ్యర్థన

అధికారంలో ఉన్నవారు ఆధిక్యత ప్రదర్శిస్తున్నందుకు విచారం

హైదరాబాదు, మార్చి 9: ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన వెంటనే అనుకున్నట్లుగా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల వారి మనస్సులు ఏకం కానందుకు విచారం తెలుపుతూ ఇవ్వాళ తెలంగాణా మహాసభ ఒక తీర్మానం చేసింది. ఇందు వలన అధికారంలో వున్నవారు ఆధిక్యతను ప్రదర్శించటం తెలంగాణావారిలో నిరుత్సాహం ఏర్పడటం సంభవించిందనీ, రాష్ట్రశ్రేయస్సుకు ప్రాతిపదికఅయిన ఆంధ్ర-తెలంగాణా వారి మనస్సుల కలయికకు ప్రభుత్వం, ప్రజాసంస్థలు అవసరమైన చర్యలు తీసుకోవాలని సమావేశం కోరారు.

శ్రీ ఆర్. వెంకటస్వామి అధ్యక్షతను జరిగిన బహిరంగ సమావేశానికి బాదాపు అయిదు వేలమంది హాజరయ్యారు. తీర్మానాన్ని శ్రీ జయాచారి ప్రతిపాదించగా డాక్టరు యం. చెన్నారెడ్డి, శ్రీ వి. హుర్మయ్య బలపరచారు.

మరొక తీర్మానంద్వారా 17 మాసాలవరకు రాష్ట్రపునర్నిర్మాణ చట్టం కింద ఉద్దేశించిన తెలంగాణా ప్రాంతీయసంఘాన్ని ఏర్పాటు చేయవందుకు మహాసభ విచారం ప్రకటించారు.

అల్లాంటి సంఘం లేనందున తమ కవసరాలను శాస్త్రీయంగా చెప్పుకునే సౌకర్యం తెలంగాణావారికి లేకుండా పోయిందనీ, తెలంగాణావారికి జరుగుతున్న అన్యాయాలను, కష్టాలను నివారించడానికి, రక్షణలు అమలు జరిపించటానికి ఈ సంఘం నిర్బయంగా నిలబడి పనిచేయగలదనీ ఆశిస్తున్నామన్నారు.

కేంద్ర వాయు పల సమితులలో ఆంధ్ర, తెలంగాణా వాయుకులు చేసుకున్న ఒప్పందం బుట్టదాఖలైనందుకు మహాసభ విచారాన్ని వెల్లడించి ఆ ఒప్పందం ప్రాతిపదికగా తెలంగాణా ప్రాంతీయసంఘం పని చేయాలని, ప్రభుత్వవిధానాలు అందుకు అనుగుణంగా రూపొందాలని కోరారు.

పెద్దమనిషి ఒడంబడికను అమలు జరుపుతామని రాష్ట్రప్రభుత్వం విస్పష్టంగా ప్రకటనచేయాలనికూడా మహాసభ కోరింది.

ఆంధ్ర, తెలంగాణా ప్రజల ప్రయోజనాల మధ్య స్పర్థ లేదనీ, తెలంగాణా ప్రజలు ఆంధ్ర ప్రజల శ్రేయస్సును సౌభాగ్యాన్ని కోరుతూ వున్నారంటూ మహాసభ ప్రత్యేకంగా మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

నిర్వర్తులను అమలుజరపటానికిగాను మహాసభ ఏడుగురు సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు.

అందులో శ్రీ హరిశ్చంద్ర హెడా (సమావేశకర్త), రాజ్ బహదూర్ గౌడ్, ఎస్. వెంకటస్వామి, భోజారెడ్డి, జయాచారి, గోవిందసింగ్, బొజ్జం నరసింహులు సభ్యులుగా వున్నారు. సర్వపక్ష ప్రాతినిధ్యంతో పక్షపాతి రహితంగా ఈ సంఘం పనిచేస్తుందని చెప్పారు.

ప్రారంభంలో పూర్వపు హైదరాబాదు గూర్చి, తెలంగాణా ప్రజల హక్కులు గూర్చి అత్యంత శ్రద్ధతీసుకొన్న అబుల్ కలాం ఆజాద్ మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు.

శ్రీ జయాచారి, శ్రీ బొజ్జం నరసింహులును మహాసభ కార్యనిర్వహణ కార్యదర్శులుగా ఏర్పాటుచేశారు.

మళ్లీ తెలంగాణా ఉద్యమం ప్రశ్నలేదు

డాక్టరు చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాదు, మార్చి 9: ఆంధ్రప్రజల్లో స్థిరపడి పోయిందనీ మళ్ళీ ప్రత్యేక తెలంగాణా ఉద్యమం బయలు దేరదనీ ప్రశ్నే లేదనీ డాక్టరు చెన్నారెడ్డి ఈ వేళ పాయంత్రం తెలంగాణా మహాసభ ఆఖరుగా జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

డాక్టరు చెన్నారెడ్డి ఇంతకు పూర్వం తెలంగాణాలోని 9 తెలుగు జిల్లాలతోను, ఒక ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చెయ్యాలని వాదించిన ప్రముఖులలో ఒకరు. హైదరాబాదు రాష్ట్ర పోలీసు వాయుకుడు శ్రీ వి. యస్. మహాదేవ్ సింగ్ నిన్న ప్రసంగిస్తూ చిన్నచిన్న రాష్ట్రాలు ఏర్పాటు చెయ్యాలని అన్నారు. డాక్టరు చెన్నారెడ్డి ఈ విషయమై ప్రసంగిస్తూ ఇది కేవలం శ్రీ మహాదేవ్ సింగ్ వ్యక్తిగతమయిన అభిప్రాయమే అనీ, ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు సందర్భంలో ఇచ్చిన రక్షణలు అమలు పరచాలని కోరడానికే తెలంగాణా మహాసభ ఉద్దేశింపబడిన దనీ అన్నారు. ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలాగన్నారు:

"ఆంధ్ర తెలంగాణా ప్రాంత ప్రజలలో విభేదాలు కలకాలం చెలరేగేవారికక్కడ స్థానం లేదు. రక్షణలు అమలులో పెట్టడంవల్ల ఈ ఉభయ ప్రాంతాల వారికీ మధ్య వ్యవహారాల సంబంధాలు అభివృద్ధి చెందగలవు. ఆ విధంగా ప్రజలలో హృదయ పూర్వకమయిన ఏకీభావం ఏర్పడగలదు. తెలంగాణా ప్రజల క్షేమానికి, ఆంధ్ర ప్రాంతాల ప్రజల క్షేమానికి మధ్యన వైరుధ్యమే మీ లేదు. ఇందుచేత తమ లక్ష్య సాధనకు ఆంధ్ర ప్రాంతి ప్రజలు శాయశక్తులా పాయపడగలరని తెలంగాణా ప్రజల నమ్మకం.

"తెలంగాణా మహాసభ కోరిన కోరికలకు ప్రముఖాంధ్ర వాయకులెందరో సాయం చేసామని అన్నారు. వారందరికీ నా కృతజ్ఞత. ప్రజల ఇబ్బందులు తీర్చడంలో ఉభయప్రాంతాల వాయకులలోను భేదాభిప్రాయ మేమీ లేదని దినివల్ల స్పష్టపడింది. దీనికి వాయకులను నేను అభినందిస్తున్నాను"

ఆంధ్రప్రదేశ్ పోలీసుల పక్షం సంయుక్త కార్యదర్శి శ్రీ యస్. రఘువీర్ రావు ఆటుపిమ్మట ప్రసంగిస్తూ ప్రభుత్వం ప్రజలను మోసగిస్తున్నదనీ అనటం తగదా అంతా ఇక్కడికి వచ్చిన దనీ, ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవారు గత 17 మాసాలుగా చేసిన పరిపాలనవల్ల సామాన్యుల ఇబ్బందు లెక్కువ అయ్యాయే గాని తగ్గలేదనీ, అవ్యాయ పరిపాలనకు వ్యతిరేకంగా ప్రజలంతా ఒకఉద్యమం లేవదీయాలనీ అన్నారు.

అనంతరం శ్రీ వేముల కూర్మయ్య ప్రసంగిస్తూ ఇలాగన్నారు: "వెనకబడిన తరగతులవారు, హరిజనులు అధికార పూరితులయిన ధనవంతులు దుష్పరిపాలనలో బడి పతితమైపోతున్నారు. రక్షణలు అమలులో పెట్టడానికి తెలంగాణా ప్రజలు తమ మంత్రులమీద, శాసన సభ్యులమీద గట్టిగా ఒత్తిడి తీసుకురావాలి. ఆంధ్ర ప్రజలవిషయంలో వారిఆందన నిలబడి పోరాడగలరు."

ఈ సమావేశంలో ఇంకా శ్రీ హెచ్. పి. హెడా, శ్రీ జయాచారి, శ్రీ టి. గోవిందసింగు ప్రభృతులుకూడా ప్రసంగించారు.

7 వందలమంది ప్రతినిధులు హాజరయిన ఈసమావేశంలో పే ర్వురు తీర్మానాలు మోదించారు.

గమనిక

"ఇచ్చిన హామీలను పాటించడంలేదు" అన్న శీర్షిక క్రింద 10 వ తేదీ ఆంధ్ర పత్రికలో ప్రచురణ అయిన తెలంగాణా మహాసభ ప్రత్యేక సమావేశం ఉదంతంలో చివరి పేరా డా॥ చెన్నారెడ్డి ప్రసంగంలో భాగంగా పొరపాటున కలిసిపోయింది. ఆ పేరా సోషలిస్టు వాయకుడు శ్రీ రత్నప్రభాపతి ప్రసంగమని పాఠకులు గమనించాలి.

రాష్ట్రపతికి నేత్ర చికిత్స

న్యూఢిల్లీ, మార్చి 9: రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ ఎడమ కంటిలో పువ్వు తీసివెయ్యడానికి నేడు శస్త్రచికిత్స చేశారు ఈశస్త్రచికిత్సజయప్రదంగా జరిగింది. అగ్రశ్రేణికి గౌరవ నేత్రవైద్యులు, బీహారువిశ్వవిద్యాలయం ఉపాధ్యాయులు అయిన డాక్టరు డి. రాయ్. ఈ శస్త్రచికిత్స చేశారు.

ఒకవారం రోజులలో కట్లు విప్పుతారు. ఈలోగా కుడికన్ను ఉపయోగిస్తూ డాక్టరు రాజేంద్రప్రసాద్ అధ్యక్షత పరిమయిన కార్యక్రమాలపాలు నిర్వహిస్తారు. 12 రోజులవరకూ ఆయన పనులు చేస్తారు.

గతిసంవత్సరం డాక్టరు రాజేంద్రప్రసాద్ శస్త్రచికిత్సకు అధ్యక్షుడు కడుపులోకి తీసివేశారు.

ఎక్కడ అవసరమో అక్కడే విదేశీద్రవ్యం సప్లై

పారిశ్రామికుల అభ్యర్థనకు ప్రధానమంత్రి నెహ్రూ జబాబు

రైతు పంట పండించందే పరిశ్రమలు పెరిగిగూడా లాభం లేదని హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 10: వ్యక్తిస్వామికరంగంలో ఎక్కడ ఎక్కడ విదేశీ ద్రవ్యపు చిక్కులు కల్గిస్తే, అక్కడ అక్కడ, వాటినిగూర్చి, తాను జాగ్రత్తగా పరిశీలన చేస్తానని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ దేశవాణిజ్యమాజానికి హామీ ఇచ్చారు.

అయితే, పూర్వం, ఈ విషయంలో ఒక అనుభవం అయింది కాబట్టి, ఇక దాని కల్లాలు వదలడం అంటూ వుండదని మాత్రం స్పష్టంగా చెప్పివేశారు.

భారతీయ వాణిజ్య పరిశ్రమల సంఘాల సమాఖ్య వార్షిక సమావేశంలో శ్రీ నెహ్రూ నేడు మాట్లాడారు. ఈ సందర్భంలో ఆయన ఈక్రింది అంశాలను పేర్కొన్నారు: నిరుడు విధించిన పన్నులు అట్లాగే వుంటాయి. అని తిప్పవు. ఆపన్నులు అవసరం కాబట్టే వాటిని వేశాము. అయితే వాటినిగురించి పరిశీలించి ఇంకా మెరుగులు ఏమన్నా దిద్దివచ్చునేమో, చూడటంలో తప్పేమీ లేదు.

'తీవితీభీమ' వ్యాపారాన్ని వ్యక్తిస్వామికులపరం చెయ్యడం అంటూ వుండదు. అయితే, ఈ జాతీయ భీమా సంస్థ యాజమాన్యం ఇట్లా వేసుండాలా లేక ఇందులో మార్పులుఏమన్నా చేయవచ్చా అన్నది ప్రభుత్వం పరిశీలిస్తుంది.

అంతర్జాతీయ వ్యవహారాలను గూర్చి మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్ని దేశాలు సైనికకూటాలతో సంబంధాలు వదులుకుని, శాంతిమండలంలో చేరితే, ప్రపంచానికి అంతిమంచిదని శ్రీ నెహ్రూ ఈసభలో వివరించారు.

పెట్టుబడుల ప్రమాణం

ఈ సమావేశం విజ్ఞాన భవనంలో జరిగింది. శ్రీ నెహ్రూ ఇందులో మాట్లాడుతూ, ప్లానింగు కమిషన్ నిర్ణయించిన పెట్టుబడుల ప్రమాణం, దేశ అవసరాలను తీర్చడానికి కావలసిన నీపుప్రమాణం అని, అంతేగాక, మొదటి ప్రణాళిక కాలంలో పాదించిన అభివృద్ధిని సంగ్రహింపవచ్చి, పరిశీలించుకోవాలన్న, ఇంతమాత్రపు పెట్టుబడులు విధిగా అవసరం అవుతాయని చెప్పారు.

విదేశీ సహాయం మీద అధికంగా ఆధారపడి లాభంలేదని ప్రధానమంత్రి ఈ సందర్భంలో హెచ్చరించారు. దేశంలో నే కావలసిన డబ్బును సంపాయించుకోవడం మంచిదని, అందువల ఆర్థికంగానూ, మానసికంగానూ గూడా దేశంలో ఉత్సాహం ఉత్పన్నం అవుతుందని చెప్పారు. "సైనిక సంబంధమైన వ్యవహారాలలో ఇతర దేశాలమీద ఆధారపడటం ఎంతకిష్టో, అట్లాగే, ఆర్థిక సహాయంకోసంగూడా ఇతరదేశాలను పట్టుకు వేళ్ళాడటం తప్పు. సైనిక వ్యవహారాలలో ఇతర దేశాల మీద ఆధారపడటం అంటూ పెటుకుంటే, రాజకీయమైన స్వాతంత్ర్యాన్ని కోలుపోవలసి వస్తుంది. అట్లాగే ఆర్థిక సహాయంకోసం ఇతరదేశాలమీద ఆధారపడితే, ఆర్థిక స్వాతంత్ర్యం పంతితం అయిపోతుంది" అన్నారు.

పన్నులు తప్పనిసరి

పన్నులు, పన్నులసంగతి గూర్చి మాట్లాడుతూ శ్రీ నెహ్రూ ఇట్లా అన్నారు: మనప్రణాళికను నిర్వహించడానికి డబ్బుకావాలి. ఈభారాన్ని దేశంలో పరిశ్రమల వారే గాక, ఇతరులు గూడా భరించవలసివుంది. ఈ దృష్టితో ఈ పన్నులను గూర్చి ఆలోచన చెయ్యాలి. ఏవిధంగా ఆలోచించినా, ఈ పన్నులు తప్పని సరి అని తేలుతుంది. అయితే, వాటిని అడపాడపా పరిశీలిస్తూ వుండవచ్చు. ఎక్కడన్నా ఏమన్నా కొంచెం దిద్దుబాటు జరిగవలసివుంటే, జరిపించవచ్చు. కాని అసలు విధించిన పన్నులు అన్నీ ఎత్తివెయ్యలంటే, పడిన పన్నులు భరించదగిన వాళ్ళదగ్గరనుంచి. ప్రణాళిక ఖర్చులకు ఎక్కువగా డబ్బును సేకరించకతప్పదు. చిల్లరమార్పులు అవసరమైతే వాటినిగూర్చి పరిశీలన చెయ్యడానికి వాకీమా అభ్యంతరం లేదు. కాని అసలు పన్నులనే పరులు కోమంటే, పరులు కోను. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందవలసి వుంది. అందుచేత పరులు కోను. రాజకీయ స్వాతంత్ర్యంకోసం ఎలా పోరాడానో, ఆర్థికస్వాతంత్ర్యం కోసం గూడా అట్లాగే పోరాటం సాగిస్తాను. భారతదేశం ప్రధానమంత్రిగా వున్నంతవరకు నేను ఇట్లా పోరాటం సాగించవలసేవుంది. విశ్రాంతి పుచ్చుకుంటే, ఇంకోపని చెయ్యవచ్చు. కాని అప్పుడుకూడా, భారతి ప్రజల తేయోభివృద్ధికోసం నేను పని చెయ్యక తప్పదు. అది చాలా ఇష్టపడతాను చెప్పనే, మీకూ నేనిచ్చే సలహా అందరికీ చెప్పనే. అకడుకుడా ఒకరుకు మీ సమాధానాన్ని, అందరి సమాధానాన్ని కోరుతున్నాను.

"నిరుడు మనం చాలా కష్టాలు పడ్డాము. ఇప్పుడు అని కొంచెం తిగాయి. మనం పాదించిన అభివృద్ధిని గురించి చెప్పవలసినంతగా చెప్పలేదు. కొంచెం జాగ్రత్తగా మాట్లాడ్డం మంచిదని కొంచెం అభివృద్ధి అచూకీ కనిపిస్తుంటేనే అదిలేకపోతాను. కష్టాలు ఇంకా వున్నమాట నిజము. అందు చేత సేమ తింగా వుండటం తగదంటాను. కష్టాలు తొందరలో తగ్గవు. మొత్తం మీద మనం గట్టుఎక్కి తీరుతాము.

విదేశీద్రవ్యంపై నిర్బంధాల సడలింపు

విదేశీద్రవ్యం పక్షపాతాన్ని తట్టుకోడానికి నిరుడు మనం చేసిన ప్రయత్నాలు కొంతవరకు ఫలించాయి. మనం నిల్వచేసుకున్నడబ్బు ఇంతవరకు పూరికే ఖర్చయిపోయింది. ఇప్పుడు దాన్ని కొంత అరికట్టాము. అవసరమైన ఉత్పత్తి పెరుగుతుందనుకొన్నచోట కళ్ళెం వదులుతూ, అవసరమైనచోట కళ్ళెం బిగిస్తూ, ఈ విదేశీద్రవ్య వ్యవహారాన్ని నడిపించుకుంటూ రావలసివుంది. అంతేగాని, ఈ కష్ట స్థితి ఎంతువల్ల ఏర్పడింది, ఎవరివల్ల ఏర్పడింది, మొదలైన విషయాలను గూర్చి మనస్సును పాడుచేసుకోవడం వాకీ గిట్టదు. ఇందుకు ఏ ఒక్కరి తప్పూ లేకపోవచ్చు; అందరి తప్పు అయి వుండవచ్చు. ఏమైనా ఇప్పుడు ఈవిదేశీ ద్రవ్య స్థితి బాగానే వుంది. "ధరలు తగుముఖం పట్టాయి. ఇవన్నీ శుభసూచనలు. ఇప్పుడు గోలపడవలసిన అవసరం ఏమీ లేదు.

విదేశాలనుంచి మనకు బాగా సహాయం లభించింది. ముందుగూడా లభిస్తుందనే ఆశిస్తున్నాము. ఈ సహాయం వచ్చే మన కష్టాలు తీరాయి. ఇటువంటి కమం ఇకముందువస్తుందనుకోను. పరదేశంలో వస్తూత్పత్తి అధికం అయ్యేదాకా, మన ఆర్థిక వ్యవస్థ కుదుట పడటం అంటూ వుండదు.

ఉక్కు ఉత్పత్తి స్థితి

విదేశీద్రవ్య వ్యవహారాన్ని గురించి త్వరలోనే ఒక పరిష్కారాన్ని కోరుకుందు వుంచుతాము. కొన్ని కొన్ని పనులను తీసుకుచూస్తే, ఈ పరిస్థితి ఎట్లా బాగుపడుతుందో తెలుస్తుంది. ఉక్కు వుంది. కొద్ది సంవత్సరాలలో మన ఉక్కు మనకు ఉత్పత్తి అవడమేగాక, ఇతర దేశాలకుకూడా కొంచెంగా ఎగుమతి చేసేస్థితిలోకి వస్తాము. అందువల్ల విదేశీద్రవ్యం ఎంతో కలిసివస్తుంది. రక్షణ వ్యవస్థకు కావలసిన పరికరాలనుగూడా కొన్నికొన్ని ముందుముందు దేశంలోనే తయారవుతాయి. అందువల్ల గూడా విదేశీద్రవ్యం ఖర్చు కొంత తగుతుంది.

ఆహారధాన్యాల ఉత్పత్తి అధికం అయితేగాని లాభంలేదు. అని పెరక్కపోతే, పరిశ్రమల అభివృద్ధి కుంచించిపోతుంది. అందువల్ల. ఈ దేశం భిన్న వ్యక్తుల అంతా రైతులచేతుల్లో వుంది. వారికి సహాయంచేసి, పంటలు పెరిగేలా చూడాలి. వచ్చే రెండేళ్లలోను ఆహారధాన్యాల ఉత్పత్తి బాగా పెరుగుతుందనే నా నమ్మకం. వాకు రైతులో ఆటువంటి నమ్మకం వుంది. సమాజ వికాస కార్యక్రమాలద్వారా, అతనికి తగు సహాయాన్ని చేసి, అతను తప్పకుండా ఎక్కువ పంట పండిస్తాడు. అప్పుడు అన్నికష్టాలూ తీరిపోతాయి.

పురపాలక అధ్యక్ష మండలి తీర్మానాలు

(1 వ పేజీ తరువాయి)

ఆదాయంలో నూటికి 40, 50 వాళ్ళు ప్రజారోగ్యంకొరకే ఖర్చు చెస్తున్నాయి. అయినా ఫలితాలేవీ బాగాలేవు. పట్టణాలలో ఎక్కడ చూచినా అనారోగ్యకరమయిన పరిస్థితులే ఎదురవుతున్నాయి. మురికివీటల బాగుచేతి ఒక బ్రహ్మాండమైన సమస్య కావచ్చును. అయినా ఆ ప్రాంతాల పారిశుద్ధ్యానికి కూడా పురపాలక సంఘాలు కాయకల్పంగా ప్రయత్నించాలి. కలితీవ్యాపారం ఒక సామాన్య వ్యాపారంగామారింది. వివాదాలు మెడలయినవి త్వరగా పరిష్కరించడంకూడా చాలా అవసరం. పల్లె కరణాలు తమ పనులుచేసిన మొత్తాలు వెంటనే పురపాలక సంఘాలకు చెల్లించేటట్లు ఏర్పాటు చెయ్యాలి."

ఇంతేకు పూర్వం పురపాలక సంఘాధ్యక్షుల మండలి కార్యదర్శి, బందరు పురపాలక సంఘం అధ్యక్షులు అయిన శ్రీ వరసింహగాము మండలి కార్యక్రమాలపై ఒక నివేదిక సమర్పిస్తూ ఇల్లాగన్నారు:

"తెలంగాణాలోను, ఆంధ్రలోను, పురపాలక సంఘాల చట్టాలు మొదలయి విభిన్నంగా ఉన్నాయి. ఇందువేత తెలంగాణా పురపాలక సంఘాధ్యక్షుల మండలి ఆంధ్ర పురపాలక సంఘాధ్యక్షులు మండలితో కలపడం, చట్టాలు సమన్వయ పరిచేదాకా, వాయిదా వెయ్యడం మంచిదని అనుకున్నాము. త్వరలోనే రెండు ప్రాంతాలకు సంబంధించిన పురపాలక సంఘాల చట్టాలు మన్యాయంలో తీసుకుపోవడం జరుగుతుంది. ఇప్పుడు ఇరువురు ప్రాంతాలవారు కలసి పనిచేయవలసిన సమయం ఆసన్నమైంది."

అధికారభాషగా హిందీని త్వరలో ప్రవేశపెట్టాలి

ఆంధ్రప్రదేశ్ కేంద్ర అధికారభాషా సమ్మేళనం తీర్మానం

రాజాజీ ఉద్యమానికి రాజకీయాలే కారణమని డా. పట్టాభి విమర్శ

హైదరాబాదు, మార్చి 9: రాజ్యాంగచట్టం 343 (1) నిబంధనలో పేర్కొన్న విధంగా దేవనాగరి లిపిలో హిందీ భారత సమాఖ్య అధికారభాషగా ఉండాలని కొత్తగా ఏర్పడిన హైదరాబాదు ప్రజాభిప్రాయ పరిశీలక మండలి యాజమాన్యాన ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ కేంద్ర అధికార భాషా సమ్మేళనం నేడు ప్రకటించినది.

సాధ్యమైనంత త్వరలో హిందీని అధికారభాషగా ప్రవేశపెట్టే నిమిత్తం చర్యలు జరపమని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సమ్మేళనం ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినది. రాష్ట్రంలో వెంటనే తెలుగును అధికారభాష చేయమనికూడా ఈ సమ్మేళనం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించినది.

మధ్యప్రదేశ్ మాజీ గవర్నరు, భారత జాతీయ కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు అయిన డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య సమ్మేళనానికి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభాధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు సమ్మేళనానికి ప్రారంభోత్సవం జరిపారు.

రాష్ట్రశాసనసభలోని జాతీయవాదుల వర్గం నాయకుడు శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు హైదరాబాదు ప్రభుత్వ విద్యాశాఖ మాజీమంత్రి శ్రీ గోపాలరావ్ ఎర్బోటే, శాసనసభ పోలీసు సభ్యుడు శ్రీ బి. రామమూర్తి, జానకీరామ్ భగవాన్‌దాస్ కళాశాల ప్రధానోపన్యాసకుడు ఆచార్య వంశీధర్ విద్యాలంకార్, శాసనసభ కాంగ్రెసు సభ్యులు శ్రీ డి. రామప్రభ్యాం, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ సమ్మేళనంలో పాల్గొన్నారు.

తీర్మానం వివరాలు

సమ్మేళనం ఆమోదించిన తీర్మానంలో ఇంకా ఇలా ఉన్నది: "సమాఖ్య అధికార భాషగాను, విద్యాబోధన భాషగాను ఇంకా ఇంగ్లీషును ఉపయోగిస్తూ ఉండడం మూలంగా దేశ ప్రజలలో నూటికి 99 వంతుల మందికి ఇబ్బంది కలుగుతున్నది. పాలనా వ్యవస్థ ప్రజానీకానికి ఇంగ్లీషు తెల

పశ్చిమాసియాలో రష్యా ఎత్తులకు నిరోధం

సంయుక్త అరబ్ రిపబ్లిక్ కారణమని డల్లెస్ సూచన

వాషింగ్టన్, మార్చి 9: పశ్చిమాసియాలోను, ముఖ్యంగా సిరియాలోను తన పలుకుబడి పెంపొందించుకొనడానికి సోవియెట్ యూనియన్ జరుపుతున్న సైనిక ఆర్థిక చర్యలకు సంయుక్త అరబ్ రిపబ్లిక్ నిర్మాణం మూలంగా దోహదం లేకపోగా నిరోధం ఏర్పడినట్లు గోచరిస్తున్నదని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ కాంగ్రెసు విదేశాంగ వ్యవహారాల సంఘానికి తెలియపరిచారు.

అయితే ఈజిప్టు సిరియా దేశాలను తన చెప్పుచేతల్లో ఉంచుకోవాలనే సోవియెట్ యూనియన్ ఇంకా కోరుతున్నదని విశ్వసిస్తున్నట్లు కూడా శ్రీ డల్లెస్ తెలియపరచారు.

ఈజిప్టు, సిరియా దేశాలు రష్యా చెప్పుచేతల్లో ఉండడం తటస్థపడితే పశ్చిమాసియా నుంచి యూరోపు దేశాలకు నూనె సరఫరాచేసే రెండు ప్రధాన మార్గాలు సోవియెట్ యూనియన్ స్వాధీనంలో ఉంటాయి. అదాడు సోవియెట్ యూనియన్ ఎప్పుడుకోరితే అప్పుడు నూనె సరఫరా నిలుపుచేయగలదు యూరోపు దేశాలు స్థంభించిపోతాయని శ్రీ డల్లెస్ విదేశాంగ వ్యవహారాల సంఘానికి నివేదించారు.

శ్రీ డల్లెస్ ఫిబ్రవరి 25 వ తేదిని విదేశాంగ వ్యవహారాల సంఘం జరిపిన రహస్య సమావేశంలో పై విధంగా చెప్పారు. సంఘం ఆయన ప్రసంగంలో భాగాలను వేడు ప్రకటించినది. ఆ తేదీకి ముందు విదేశాంగ వ్యవహారాల సంఘం జరిపిన బహిరంగ సమావేశంలో పరస్పర భద్రతా కార్యక్రమాన్ని ఆమోదించవలసినదని సంఘానికి విజ్ఞప్తి చేశారు.

పశ్చిమాసియా విషయంలో అమెరికా విధానం వివరిస్తూ కాంగ్రెసు ఉభయసభల లోగడ ఒకతీర్మానం ఆమోదించినది. ఆతీర్మానంపై చర్చలలో ఈజిప్టు, సిరియా దేశాల విలీనం గురించిన ప్రస్తావ వచ్చినది.

కాంగ్రెసు ఉభయసభల తీర్మానాన్ని అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ శ్రీయుతే ఏడాది మార్చి నెలలో ఆమోదించారు. తమ భద్రతకు స్వాతంత్ర్యం కరిరక్షించుకోవడానికి సహాయంచేయమని పశ్చిమాసియా దేశాలు ఏవైనా కోరినట్లయితే వాటికి అమెరికా తోడ్పడడానికి ఈ తీర్మానం అవకాశం కల్పిస్తున్నది.

ఉత్తరప్రాంతంలోని దేశాలకు రక్షణ

కాంగ్రెసు సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా శ్రీ డల్లెస్ ఇలా చెప్పారు: "ముప్పుతిప్పలు అమెరికా విధానం ఫలితంగా పశ్చిమాసియాలో ఉత్తరప్రాంతంలో ఉన్న దేశాలకు విశేషమైన బలం చేకూరినది. అని రష్యాప్రమాదం ఎదుర్కొన్నవి నిలబడ గలిగినవి. ఆ ప్రాంతంలోని దేశాలకు ఋణాలు ఇచ్చి, ఉచితంగా డబ్బుఇచ్చి వాటిని లోబరుచుకోవడానికి రష్యా సైనిక ఆర్థిక చర్యలు విస్తృతంగా జరిపినది. అయినప్పటికీ రష్యా ఒక్కదేశాన్ని కూడా లోబరుచుకోవ లేకపోయినది. సిరియాను లోబరుచుకొనే స్థితి ఒకప్పుడు ఏర్పడినది. కాని ఈజిప్టుసిరియా దేశాల విలీనం మూలంగా దానికి నిరోధం ఏర్పడినది.

"పశ్చిమాసియాలో స్థిరత్వం నెలకొనినట్లు కనిపిస్తోంది. ఆ పరిస్థితి ఇలాగే ఉండేటట్లు చూడడానికి ఈ తీర్మానం అవశ్యకం.

"అయినా అమెరికా విధానం పూర్తిగా సఫలం కాలేదు. ఆ ప్రాంతంలో ఇంకా చాలా సమస్యలు ఉన్నవి. కొంతకాలంవరకు ఆ సమస్యలు అలాగే ఉండవచ్చు.

"ఆ ప్రాంతంలో కమ్యూనిస్టులు చొరబడకుండా నిరోధించడంలోను, కమ్యూనిస్టుల దాడి జరుగకుండా చూడడంలోనూ ఈ విధానం సఫలమైనది.

"అరబ్ జాతీయవాదం మూలంగా పశ్చిమ రాజ్యాలకు ప్రమాదం ఉన్నదో లేదో స్పష్టంగా తెలియదు. కానీ అధ్యక్షులు శ్రీ నాసర్ లోగడ రచించిన గ్రంథం చదివినే మాత్రం దానిని గురించి అందోళన కలుగుతుంది.

"పరస్పర భద్రతా కార్యక్రమం క్రింద వచ్చే ఏడాది ఈజిప్టు సిరియా దేశాలకు సహాయం చేయడానికి అమెరికా డబ్బు కేటాయించలేదు.

"అయినే విలీనమైన ఈ రెండుదేశాలకు శాశ్వతంగా బడిని పెట్టడంమాత్రం జరుగలేదు. సోవియెట్ ప్రమాదం కలుగుతుందని ఆ దేశాలకు అవసరంగా సహాయం అందజేయడంవల్ల అమెరికాకు ప్రయోజనమేమీ లేదు.

"సోవియెట్ యూనియన్‌తో సంబంధం ఉన్న చాలదేశాలకు అమెరికా సహాయం చేస్తున్నది. సహాయం చేయడానికాను అనేకాలు సమస్యతో సంబంధం గ్రహించుకోవాలని మనం [illegible], భద్రతకోసం, [illegible], మన్నుకు [illegible] అమెరికా సహాయం చేస్తున్నది. అయితే మనం ఒక్కటి మాత్రం కోరుతున్నాము. మనతో సమాధానం పంపకుం. శ్రీ డల్లెస్ వచ్చే వారాంతానికి కాని ఇక్కడికి తిరిగి రారు.

డిక్సన్ సూచన

లండన్, మార్చి 9: విఘటంకొకుండా తమాషాగా మార్చు చెందకుండా ఉండే పక్షంలో అధి నేతల సమావేశం జరగాలని అమెరికా కోరుతున్నట్లు ఉపాన్యాసకుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ ఈ వేళ చెప్పారు.

బ్రిటిష్ వాణిజ్య టెలివిజన్ సంస్థ ప్రతినిధితో వాషింగ్టన్‌లో మాట్లాడుతూ శ్రీ నిక్సన్ ఇంకా ఇలా చెప్పారు: "బ్రహ్మాండమైన ప్రయత్నాలు చేసి, ఎన్నో ఆశలు పెట్టుకొన్న తరువాతి అధి నేతల సమావేశం విఫలమైతే ప్రపంచంలో నైరాశ్యం అధికం అవుతుంది. పైపమ్యం తగ్గిపోగా పెరుగుతుంది.

"ఒప్పందం కుదిరడానికి అవకాశం ఉన్న విషయాలు గుర్తించి మాత్రమే అధి నేతల సమావేశంలో చర్చించేటట్లు చూడడానికి ముందుగా సమావేశాలు జరుపవలసిన అవసరం ఉన్నది.

లాయిడ్ వ్యాఖ్య

మనిలా (ఫిలిప్పీన్స్), మార్చి 9: "ప్రపంచాలు బిందువులకు దిగజారకుండా ఉండేవగదిరి" అధి నేతల సమావేశంలో రష్యాతో చర్చలు జరపాలని బ్రిటన్ కోరుతున్నదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ నేడు ఇక్కడ చెప్పారు.

అధి నేతల సమావేశం వల్ల ప్రయోజనం సాధించాలంటే దానికి గాను ఏర్పాట్లన్నీ ముందే చేయాలని బ్రిటన్ ఇంకా కోరుతున్నదని ఆయన చెప్పారు.

ఆగ్నేయాసియా సంధిసంస్థ మంత్రిమండలి సమావేశంలో పాల్గొనడానికి శ్రీ లాయిడ్ ఈ వేళ లండన్ నుంచి ఇక్కడికి వచ్చారు. మంత్రిమండలి సమావేశంలో ఇండోనేషియాలోని పరిస్థితి గురించి చర్చలు జరుగుతాయని ఆయన సూచించారు.

యుగోస్లావియా సూచన

బెల్‌గ్రేడ్, మార్చి 9: అధి నేతల సమావేశంలోను, దానికి ముందు జరిగే విదేశాంగ మంత్రుల సమావేశంలోనుకూడా ఏకూటమికి చెందని దేశాలు పాల్గొనాలనియుగోస్లావియా విదేశాంగ మంత్రి శ్రీ కోచా పోపోవిక్ ఈ రోజున సూచించారు. ఆ రెండు సమావేశాలలోను యుగోస్లావియా, స్విట్జర్, భారతదేశాలు పాల్గొనడం ప్రాచ్యపశ్చిమ కూటములకు ఒప్పందం కుదరడానికి దోహదమిస్తుందని ఆయన చెప్పారు.

ఐక్ లేఖపై రష్యా పత్రిక విమర్శ

మాస్కో, మార్చి 9: అధి నేతల సమావేశం గురించి ఫిబ్రవరి 15-వ తేదిని శ్రీ ఐసెన్‌హోవర్ సోవియెట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్‌కు పంపిన లేఖ "ఆయన అందోళనను వెలిబుచ్చుతున్నదని, స్నేహభావంలో లేదని" రష్యా సమాఖ్య ప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీకి చెందిన వార్తాపత్రిక "సోవియట్ రష్యా" నేడు విమర్శించినది.

ఢిల్లీకి ఆగాఖాన్ రాక

మార్చి 11 న ఇమాంగా పదవీ స్వీకరణ

న్యూఢిల్లీ, మార్చి 9: శ్రీ ఆగాఖాన్ తమతల్లి రాజకుమారి బోస్ ఆలీఖాన్‌తో కలిసి లండన్‌నుండి ఇవాళ ఇక్కడికి వచ్చారు. వీరు రెండు రోజులపాటు రాజధానిలో ప్రభుత్వ అతిథిగా వుంటారు.

మార్చి 11 తేదీన భారతదేశములో ఫీయా ఇమామా ఇస్మైలీ తెగ 49-వ ఇమాంగా పదవీస్వీకరణ చేసే నిమిత్తము బొంబాయి వెడుతూ శ్రీ ఆగాఖాన్ ఇక్కడికి వచ్చారు.

విమానాశ్రయం వద్ద ప్రభుత్వ ప్రతినిధి, ఇస్మయిలీ సంస్థలు స్వాగతము ఇచ్చారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ప్రధానమంత్రి నెహ్రూ మూత్మ గ్రాహ్యతను మెచ్చుకుంటూ శ్రీ ఆగాఖాన్ ఒక ప్రకటన చేశారు.

పాశ్చాత్య దేశాలపై నూన్ విమర్శ

కారణం అర్థంకాపడం లేదని కాబట్ లాడ్జ్

న్యూయార్క్, మార్చి 9: పాకిస్తాన్ ప్రధాని శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ పాశ్చాత్యదేశాలపై విమర్శ ఎందుకు చేశారో తమకు అవగాహన కాలేదని సమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్ ఈ వేళ టెలివిజను ప్రసంగంలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ అన్నారు.

తాము పాకిస్తాన్‌లో ఉన్నప్పుడు, పాక్ ప్రధాని అమెరికా యెడల స్పష్టమైన సుహృద్భావ ధోరణితో ప్రసంగించినా అమెరికా విధానాలకు అమోదం తెలియబరచారని శ్రీ లాడ్జ్ అన్నారు.

ఇటీవల తాము పాకిస్తాన్, భారతదేశం, ఇరాన్, అఫ్ఘనిస్తానులలో చేసిన పర్యటనపై ప్రసంగిస్తూ ఆయన ఇలా గన్నారు:

"ఇరాన్ పాకిస్తాన్ దేశాలు మనకు నమ్మదగిన మిత్రులు. భారతదేశంలో అమెరికాయెడల ఎంతో సౌహార్ద భావం ఉన్నది. అయినే భారతదేశం స్వతంత్రంగా ఉండాలని వాంఛిస్తున్నది."

సమితికి శాశ్వత అణ్వస్త్ర సైన్యం

స్టాస్సెన్ సూచన

వాషింగ్టన్, మార్చి 9: చిన్న చిన్న అణ్వస్త్రాలతో సమితిక్రింద శాంతి సైన్యాన్ని సన్నద్ధంచేసి పుంజడం మంచిదిని, పూర్వం శ్రీ విస్కాన్‌హోవర్‌కు నిరాయుధీకరణ వ్యవహారాలలో సలహాదారుడుగా పనిచేసిన శ్రీ హెరాల్డ్ స్టాస్సెన్ ఒకసభలో మాట్లాడానికి తియారు చేసుకున్న ఒకానొక ప్రసంగంలో సూచించారు.

సమితిక్రింద ఈ సైన్యం శాశ్వతంగా పనిచేసేట్లు వుండాలనికూడా ఆయన ఇందులో అన్నారు.

అంతర్జాతీయులో మనిషిని పంపించేటందుకుగాను, సమితి అంతర్జాతీయ వ్యవస్థనుకూడా ఒకదాన్ని నెలకొల్పాలని అణ్వస్త్రపాటవ పరీక్షలను నిలుపుచెయ్యడాన్ని గురించి రష్యా, అమెరికాలమధ్య ఒప్పందం కుదిరిన అనంతరం, సమితి ఈ కార్యక్రమాలను గురించి పూనిక వహించాలని ఆయన అన్నారు.

అణ్వస్త్ర పాటవపరీక్ష నిషేధాన్ని సాధించేనిమిత్తం అయినా, అధికారయుత సమావేశం జరగడం మంచిదని గూడా శ్రీ స్టాస్సెన్ భావిస్తున్నారు.

బ్రిటన్, ఇజ్రేల్ విధానాలు

నాసర్ విమర్శ

డెమాస్కస్, మార్చి 9: తన పొరుగులోని జోర్డాన్, లెబనాన్‌లను, సిరియా ఇరాక్‌లలో కొన్ని ప్రాంతాలను కబళించాలని ఇజ్రేల్ చూస్తోందని ఇక్కడ బహిరంగసభలో కూట్లాడుతూ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ విమర్శించారు. అరబ్ స్వాతంత్ర్యోద్యమంతో సంబంధంఉన్న బ్రిటన్ తన వాగ్దానాలను నిలబెట్టలేదనీ, తనకు ఫ్రాన్సులకు మధ్య ఆరబ్బులను విభజించి, యూదులకు పాలస్తీనా ఇచ్చిందని ఆయన అన్నారు.

అరబ్ రిపబ్లిక్ నిచ్చిన్నికి, తమ వాత్సల్యకు సంబంధించిన కుట్రను ప్రస్తావించి, సామ్రాజ్యవాద దేశాలతో మైత్రి నెరపుతూనే అరబ్‌జాతి విద్రోహులకు తాము చెప్పేది ఏమీలేదనీ, వారు కేవలం సామ్రాజ్యవాదానికి జానిసరేలనీ, తమ దేశానికీ, ప్రజలకు సిద్ధాంతాలకు విద్రోహులనీ అన్నారు. తమకు లండన్, వాషింగ్టన్, లేదా మరొక చోటినుంచి ఉత్తర్వులు రావనీ, స్వాతంత్ర్యవిధానాన్నే తాము అనుసరిస్తున్నామనీ ఆయన స్పష్టంచేశారు.

'అధినాయక సమావేశానికి చర్యలు తీసికోవాలి'

అణ్వస్త్ర పరీక్షలను నిలపాలని నెహ్రూ, స్టోయికా సమష్టి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10: అధినాయకుల సమావేశానికి ప్రపంచ దేశాలన్నీ మద్దతు ఇస్తున్నాయనీ, ఈ సమావేశం ఏర్పాటుకు గట్టిచర్యలను తీసికొంటారని ఆశిస్తున్నామనీ భారత ప్రధాని శ్రీ నెహ్రూ, రుమేనియా ప్రధాని శ్రీ చివు స్టోయికా సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేయాలని విజ్ఞప్తిచేస్తూ, వర్తమానంలోను, భవిష్యత్తులోను ఇక ప్రమాదాలు రాకుండా ఉండడానికి గాను ఈ ప్రయోగాలను విరమించాలన్నారు.

రుమేనియా ప్రధాని శ్రీ స్టోయికా, రుమేనియా మంత్రిమండలి ఉపాధ్యక్షుడు శ్రీ ఎమిల్ బోద్నారాస్, విదేశాంగమంత్రి అవరాంబు బాషియు, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూల మధ్య జరిగిన సంప్రదింపుల అనంతరం ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితులను తగ్గించి, మనశ్శాంతిపూర్వాలను ప్రపంచ శ్రేయస్సుకు వినియోగపరచేందుకు గరిష్ఠంబరు 14 వ శాంతియుత సమావేశం పై సమితి చేసినతీర్మానం ప్రాతిపదికను ఏర్పాటు చేస్తోందన్నారు. ఆయుధ విసర్జనంటి ముఖ్య అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక విధానాన్ని అనుసరించాలనీ, ఇందువల్ల క్రమంగా ఈచర్యలు నిరాయుధీకరణకు త్రోవదీస్తాయనీ ప్రధానులు తెలిపారు.

ఈ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు: "భారతప్రభుత్వ ఆహ్వానంపై రుమేనియా ప్రధాని శ్రీ చివుస్టోయికా, మంత్రిమండలిఉపాధ్యక్షుడు శ్రీ ఎమిల్ బోడ్‌నారస్, విదేశాంగ మంత్రి శ్రీ బుబాషియు భారతదేశంలో పర్యటించేందుకు వచ్చారు. ప్రస్తుత ప్రపంచపరిస్థితులను గురించి, ఉభయులూ సంబంధించిన విషయాలను గురించీ, రెండు దేశాలమధ్య ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను, సహకారాన్ని పటిష్ఠం చేసికొనడాన్ని గురించీ వారు భారత ప్రధానమంత్రితో స్నేహపూర్వక సంప్రదింపులు జరిపారు. శాంతికీ, మానవజాతి అభివృద్ధికీ నేటి అంతర్జాతీయ పరిస్థితి ఇంకా ప్రమాదకరంగానే ఉన్నదని ప్రధానమంత్రు లభయులూ అంగీకరించారు. అందువల్లఆయుధవిసర్జన వంటి ముఖ్య అంతర్జాతీయ సమస్యల విషయంలో నిర్మాణాత్మక విధానాన్ని అవలంబించడంతోపాటు, వివిధ దేశాల మధ్య శాంతియుత సహజీవనానికి అవరోధంగా ఉన్న పరస్పర అవిశ్వాసాన్ని తొలగించాలి. అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితులను తొలగించడం వల్ల మానవజాతి అభ్యుదయానికి మహత్తర సంపదలను వినియోగించే అవకాశం కలుగుతుంది. 1957 డిశంబరు 14 వ సమితి ఏకగ్రీవంగా ఆమోదించిన శాంతియుత సహజీవన తీర్మానం అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి వినూత్న మార్గాన్ని చూపుతోంది. అధినాయకుల సమావేశం జరగాలన్న ప్రతిపాదనకు అప్పుడే ప్రపంచంలోని అన్ని దేశాలు హర్షధ్వనులయి ఈ మార్గానికు ప్రధాను లిద్దరూ మార్గం తెలిపారు. ఈ సమావేశానికి అవసరమైన గట్టి చర్యలను తీసికొంటారనే వీరు విశ్వసిస్తున్నారు. ఆయుధ విసర్జన ప్రపంచ ఉద్రిక్త పరిస్థితి తగ్గింపులకు సంబంధించి తీసికొనే ఏదర్య అయినా ఇతర చర్యలు తీసికొనడానికి నిరాయుధీకరణకు క్రమంగా సాధించడానికి తోడ్పడుతుంది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలోని ముఖ్య అంతర్జాతీయ సమస్యలు శాంతియుత విధానాల ద్వారా రాయబారాల ద్వారా ఆయా రాజ్యాల సార్వభౌమ, స్వాతంత్ర్య హక్కులతో సంబంధం లేకుండా ఉన్నప్పుడే సంతృప్తికరంగా పరిష్కారం కాగలవు. అణ్వస్త్రపరీక్షలనునిలిపివేయడం ప్రథమ చర్యగా తక్షణమే తీసికోవాలని ప్రధాన మంత్రులు తమ విజ్ఞప్తి మన్నారు. ఈ చర్యవల్ల వర్తమాన, భవిష్యత్తులలో ఇక ప్రమాదాలు కలుగకుండా నివారించవచ్చు."

రాజకీయనాయకులకు హెచ్చరిక

రాజకీయనాయకులు తమ ప్రకటనలలోను, చర్చలలోను శాంతి, పరస్పర విశ్వాసంకలిగే వాతావరణాన్ని సెలకొల్పడాన్ని లక్ష్యంగా తీసికోవాలని వీరు కోరారు. బలసడేశాలలోని స్వాతంత్ర్యోద్యమాలకు వీరు సానుభూతి తెలిపారు. చెనుకబడిన దేశాలఆర్థికాభివృద్ధికి సమితిద్వారా సహాయంచేయాలనీ, ఈ లక్ష్యసాధనకు ఆ దేశాలు ఇతర దేశాలతో ఒప్పందాలుచేసికొనే వీలుండాలనీ కోరారు. సమావిత్వం, పరస్పర ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాలపట్ల మన్నన ప్రాతిపదికగా ఆర్థిక సహకారం అభివృద్ధిచేసికోవచ్చునన్నారు. సమితిలో సేవాకు ప్రాతినిధ్యం ఉండాలని వీరు కోరారు. ఉత్తర కొరియానుండి సైనా వలంటీర్ల ఉపసంహరణకు హర్షం తెలిపారు.

రుమేనియా, భారతదేశాల మధ్య ఆర్థిక సాంస్కృతిక రంగాలలో సహకారం అభివృద్ధిపొందుతున్నందుకు ప్రధానమంత్రులు సంతోషం వెల్లడించారు. భారతదేశానికి ముఖ్యంగా భారత నూనెపరిశ్రమకు రుమేనియా చేస్తున్న సహాయానికి శ్రీ నెహ్రూ కృతజ్ఞత తెలిపారు. తమకు, తమ సహచరులకు భారతప్రజలు, ప్రభుత్వమూ చేసిన సత్కారానికి స్టోయికా తమ కృతజ్ఞత తెలిపారు.

భారత్‌కు రుమేనియా సహాయం

స్టోయికా స్పష్టీకరణ

భారతదేశంలో నూనె పరిశ్రమాభివృద్ధికిగాను తమ అనుభవాన్నీ, విజ్ఞానాన్నీ పూర్తిగా వినియోగిస్తామని చేడు ఢిల్లీ పురపాలక సంఘం చేసిన సత్కారానికి సమాధానం ఇస్తూ రుమేనియా ప్రధాని శ్రీ స్టోయికా స్పష్టం చేశారు.

భారతీయులకు ఎరకోటబద్ద శ్రీ స్టోయికాకు పౌరసత్కారం జరిపారు. ప్రధాని శ్రీ నెహ్రూ ప్రభృతులు ఈ సభకు హాజరయ్యారు.

శ్రీ నెహ్రూతో కలిసి శ్రీ స్టోయికా ఎరకోటకు వస్తూండగా, త్రోవలో ప్రజలు పూలదండేర్చి హర్షధ్వానాలు చేశారు. శ్రీస్టోయికా గౌరవార్థం పౌరశాల బాలికలు ప్రత్యేక స్వాగత గీతాన్ని పాడారు.

ఢిల్లీ పురపాలక సంఘాధ్యక్షుడు దంతితోచేసిన టేబుల్ లాంప్‌ను శ్రీ స్టోయికాకు బహుమతిగా ఇచ్చారు. ఉభయదేశాల చరిత్ర, విధానాలు విభిన్నమైనా, స్వాతంత్ర్యోద్యమంలో ఉభయులు అనుభవించిన బాధ, చేసిన త్యాగాలు ఒకటే అని సభ్యానపత్రంలో పేర్కొన్నారు.

ప్రపంచశాంతికి భారతదేశం చేసిన సేవను, శ్రీ నెహ్రూ వ్యక్తిగతంగా చేసిన కృషిని శ్రీ స్టోయికా ప్రస్తుతించారు. శాంతియుత సహజీవన సూత్రాలను తమదేశప్రజలు పూర్తిగా ఆమోదించారనీ, అన్నిరాజ్యాలలోను శాంతియుత మైన విధానాలద్వారా సహకారాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరుతున్నారనీ ఆయన అన్నారు. భారత, పోలియట్ యూనియన్, చైనా, ఇతరదేశాలలోని శాంతికాముకులకు ప్రపంచ శాంతిభద్రతల రక్షణలో తన ప్రభావాన్ని కనపరచే శక్తి ఉందన్నారు.

రుమేనియా, భారత జాతీయగీతాలతో ఈ సమావేశం ముగిసింది.

రుమేనియా రావలసిందని నెహ్రూకు ఆహ్వానం

రుమేనియాకు రావలసిందని శ్రీ స్టోయికా కోరారనీ, ఈ ఆహ్వానాన్ని శ్రీ నెహ్రూ అమోదించారనీ తెలిసింది. శ్రీ నెహ్రూ పర్యటన తేదీని తరువాత నిర్ణయిస్తారు.

భద్రాచలంగల్ ప్రజలకును చూసేందుకు శ్రీ స్టోయికా నేటిరాత్రి ఇక్కడినుండి ప్రత్యేక రైలులో బయలు దేరారు. రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రధాని నెహ్రూ, రాష్ట్రపతి తిరువెంకటాచారియ. అణ్వస్త్రపరీక్షలనునిలిపివేయడం ప్రథమ చర్యగా తక్షణమేతీసికోవాలని ప్రధాన మంత్రులు తమ విజ్ఞప్తి మన్నారు. ఈ చర్యవల్ల వర్తమాన, భవిష్యత్తులలో ఇక ప్రమాదాలు కలుగకుండా నివారించవచ్చు."

రాజకీయ సూత్రాల నిర్మాణంలో ప్రతిష్టంభన

పాశ్చాత్యరాజ్యాలకుతక్కినరాజ్యాలకుపేచీ

జనీవా, మార్చి 9: సాగరిక న్యాయశాస్త్ర సూత్రాలను నిర్ణయించడానికి సమావేశమైన 87 రాజ్యాల ఆలోచనలు తెగిపోయేటట్లు కన్పిస్తున్నాయి.

1930 లో హేగ్‌లో జరిగిన సమావేశంలో ఏ అంశాలను గురించి ఏమీ చెయ్యలేక, ప్రతిష్టంభన పాలైపోయిందో, ఆ అంశాలను గూర్చి, ఇప్పుడు ఈ సమావేశం గూడా ప్రతిష్టంభనలో పడిపోయే సూచనలు కన్పిస్తున్నాయి.

పది రాజ్యాలు అంటే బ్రిటన్ మొదలైన పాశ్చాత్య రాజ్యాలు, ఏ రాజ్యానికైనా సరే, తీరసముద్రాధికారం 6 మైళ్ళరు మించి వుండకూడదంటున్నాయి. తక్కిన రాజ్యాలన్నీ 12 మైళ్ల దాకా అధికారం పెట్టుబడికావాలంటున్నాయి.

అధికారాన్ని అన్ని రాజ్యాలలోను, ఈ విషయంలో ఏకార్యమతిత్వం అంటూ లేదు. కొందరు, 6, 6 మైళ్లతో తృప్తిపడతామంటే, కొందరు 200 మైళ్ళ దాకా అధికారం పెట్టుబడికావాలంటున్నారు.

అమెరికా, బ్రిటను, ఫ్రాన్సులు, వారి మిత్రులు, ఈ తీరాధికారం మూడు మైళ్ళరు మించి వుండరాదని, ఈ మూడు మైళ్ళ సూత్రాన్ని చాలా రాజ్యాలు అమోదించాయని వాదిస్తున్నారు. ఈ మూడు మైళ్ళ సూత్రాన్ని కాదని, ఇంకో సూత్రాన్ని ఆమోదించి అధికారవ్యాప్తిని పెంచితే, అనేక మైన సమస్యలు పుడతాయని గూడా వీరు అంటున్నారు. ముఖ్యంగా సింధుశాఖల విషయంలో జెనెవ ఏర్పడి, అవి వాటి అంతర్జాతీయ ప్రతిపత్తిని కోల్పోగలవని తమకున్నా అసలు భయాన్ని వీరు ఈ సభలో బయటపెట్టారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాదు, మార్చి 8: శ్రీయుతులు ఎస్. శ్రీనివాసరావు, జి. వి. రమణయ్యబాబులను ద్వితీయశ్రేణి మాజిస్ట్రేటుకు వుండే సర్వాధికారాలతో అనకాపల్లి పెంచిలోగుకు నియమించారు.

శ్రీయుతులు జి. శేషగిరిరావు, వేదుల చిరంజీవి, యం. వెంకటేశ్వరరావు, బి. రామారావు, శ్రీమతి గ్రంధి రాజకుమారిలను అదేకోర్టులో తృతీయ శ్రేణి మాజిస్ట్రేటుఅధికారాలతో నియమించారు.

రాజమండ్రిలోని పెంచిలోగుకు శ్రీ యస్. శేషగిరిరావు, శ్రీ వి. వి. సుబ్బారావులను ప్రథమశ్రేణి మాజిస్ట్రేటు అధికారాలతో నియమించారు.

శ్రీ ఉప్పు సూర్యారావు, శ్రీమతి ఉండవల్లి లక్ష్మీరుబ్బారావు, టి. వెంకటరత్నం, శ్రీ బాబామెహిదీన్, శ్రీ కె. అచ్యుతరామయ్యలను తృతీయ శ్రేణి అధికారాలతో రాజమండ్రిలోని అదే కోర్టుకు నియమించారు.

శ్రీ కే. యస్. వారాయణను శ్రీకాకుళం జిల్లాలో ద్వితీయశ్రేణి మాజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ జి. వి. కే. మల్లికార్జునరావును ద్వితీయశ్రేణి మాజిస్ట్రేటుగా గుంటూరు జిల్లాలో నియమించారు.

శ్రీ పి. కే. దొరస్వామిని కృష్ణా జిల్లాలో ద్వితీయశ్రేణి మాజిస్ట్రేటుగా నియమించారు.

డిప్యూటీ కలెక్టరు శ్రీ హెచ్. ధనరాజును కేలవుసుండి పిలిపించి శ్రీ వి. ఆదిశేషయ్యకు బదులు పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరుకు పర్సనల్ అసిస్టెంటుగా నియమించారు. శ్రీ ఆదిశేషయ్యను పౌర రక్షణ అవసర సహాయ దర్శకులలో శిక్షణ పొందుటకు నాగపూర్ పంపారు.

శ్రీ కె. ఎ. అప్పారావు కేలవు అనంతరం మెదకు డివిజన్ అసిస్టెంటు కలెక్టరుగా నియమించారు.

శ్రీ వి. వి. వారాయణరావు వచ్చిన తరువాత కాకినాడలో వాణిజ్యపన్నుల డిప్యూటీకమిషనరు శ్రీ కె. కేశవరావును వాణిజ్య పన్నుల ఉద్యోగిగా తగ్గించబడిన శ్రీ వరదరాజులుస్థానే నిజామాబాదులో వాణిజ్య పన్నుల డిప్యూటీ కమిషనరుగా నియమించారు.

కాకినాడ రహదార్ల మొదటి మండలం సూపరింటెండింగ్ ఇంజినీరు శ్రీ హెచ్. ఇ. పయోజిరావుకు 60 రోజులు కేలవు మంజూరు చేశారు. గూడూరు ప్రత్యేక మండలం రహదార్ల డివిజనల్ ఇంజినీరుగా వుంటున్న శ్రీ బషీర్ అహమ్మద్‌ను శాశ్వతంగా ప్రమోటు చేసి పయోజీరావుస్థానే కాకినాడలో రహదార్ల సూపరింటెండింగ్ ఇంజినీరుగా నియమించారు.

హైదరాబాదు, మార్చి 6: కేలవు నుంచి వచ్చిన తరువాత పంగారెడ్డి డెప్యూటీ పోలీస్ సూపరింటెండెంటుగా శ్రీ ముద్ లియాకత్ అలీఖాన్ పని చేస్తారు.

అమీర్ పేటలో స్వల్పకాలిక శిక్షణ పూర్తి అయిన తరువాత మిరియాల గూడెం డెప్యూటీ పోలీస్ సూపరింటెండెంటుగా శ్రీ సంసుద్దీన్ అహమ్మద్ పని చేస్తారు.

కేలవు పూర్తిఅయి వచ్చిన తరువాత శ్రీ బి. శ్రీకాంతరెడ్డి బదులు నిజామాబాదు డెప్యూటి పోలీస్ సూపరింటెండెంటుగా శ్రీ డి. విష్ణుమూర్తి పనిచేస్తారు.

శ్రీ వి. వెంకటేశ్వరరావును బదులు అంబర్ పేట డెప్యూటి పోలీస్ సూపరింటెండెంటుగా శ్రీ బి. శ్రీకాంతరెడ్డి పనిచేస్తారు.

శ్రీ ఎస్. అబ్రహాం కేలవులో వెళుతున్నందున ఆయనకు బదులు కరీంనగరు డెప్యూటీ పోలీస్ సూపరింటెండెంటుగా శాశ్వతంగా శ్రీ ఎ. వెంకటేశ్వరరావు పనిచేస్తారు. ఈ ఉద్యోగానికి శ్రీ పి. కామేశ్వరరావును నియమిస్తూ జారీచేసిన ఉత్తరువు రద్దయింది.

వాగర్ కర్నూలు శాశ్వతిక డెప్యూటీ పోలీస్ సూపరింటెండెంటు శ్రీ ఆర్. చందన్‌సింగును పోలీస్ ఇన్‌స్పెక్టరుగా తగ్గించారు.

ఆరోగ్యశాఖ గుంటూరు ప్రాంతి అసిస్టెంట్ డైరెక్టరుగా డాక్టరు అబుల్ కలామ్ మహమ్మద్ బద్రుద్దీన్ శాశ్వతికంగా నియమితులైనారు.

డాక్టరు వి. గోపాలరావు బదులు ఆరోగ్యశాఖ విశాఖపట్టణంప్రాంతి అసిస్టెంట్ డైరెక్టరుగా డాక్టరు టి. లక్ష్మణాచార్యులు నియమితులైనారు.

గుంటూరు పురపాలకసంఘ ఆరోగ్యశాఖాధికారిగా డాక్టరు వి. గోపాలరావు నియమితులైనారు.

కర్నూలుప్రాంతి ఆరోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టరుగా డాక్టరు మహమ్మద్ హస్నుద్దీన్‌ఖాన్ నియమితులైనారు.

నయాబన్స్ గ్రామీణుల భూరి విరాళం

ఇంజనీరింగ్ కళాశాల స్థాపన కోసం

రోహతక్, మార్చి 9: ఒక కళాశాలను ఏర్పాటు చేసే నిమిత్తం నయాబన్స్, పరిసర గ్రామాల వారు కలిసి లక్షన్నర రూపాయలు 500 బీగాల భూమిని పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్‌కు విరాళంగా సమర్పించారు.

సంస్థా పద్ధ జరిగిన అఖిలపక్ష గ్రామీణ మహాసభలో శ్రీ కైరాన్‌కు అభినందన పత్రం సమర్పిస్తూ ఈ విరాళమొత్తంతో ఆ ప్రాంతం

ప్రాంతీయ వాణిజ్యాభివృద్ధి

59 ఆరంభంలో చర్చలు మొదలుకావాలని జపాన్ సూచన: భారతప్రతినిధి సమర్థన

కొలంబోపూరు, మార్చి 8: వివిధ ప్రాంతాలమధ్యా, ఒక ప్రాంతంలోని వివిధ మండలాలమధ్యా, వాణిజ్య సంప్రదింపులు 1959 ఆరంభంలో మొదలు పెట్టాలని జపాన్, ఇవాళ సమితి ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సహాయ సంఘంలో సూచించింది.

ఈ సూచనను భారత ప్రతినిధి శ్రీ మనూభాయ్ షా బలపర్చారు.

ప్రాంతీయవాణిజ్యాన్ని అభివృద్ధి చేయడం చాలా ముఖ్యమని జపాన్ ప్రతినిధి శ్రీ కి. నిబుకిజవా అన్నారు. కాగా అభివృద్ధి అయిన దశాలకు, వనుక బడిఉన్న దశాలకు వ్యత్యాసం ఏటేటా పెరుగుతోంది. ఈ వ్యత్యాసాన్ని తొలగించడం నేటికైన పని గాదు. అయినా మనం ఊరికే కూర్చోరాదు."

ఆసియా దూరప్రాచ్య ప్రాంతంలో వాణిజ్యాన్ని పెంపొందించే విషయమే ఒకరి అభిప్రాయాలను ఒకరికి తెలుపుకొనేందుకు, ఈ ప్రాంతంలోని దేశాల నిపుణులతో ఒక సంస్థను ఏర్పాటు చేయాలి" అని జపాన్ ప్రతినిధి సూచించారు.

ప్రాంతీయ వాణిజ్యాభివృద్ధికి సంబంధించిన, ఈ చర్చలో 1959 ఆరంభంలో జరగాలని కూడ అభిలాష అని ఆయన అన్నారు.

ప్రపంచ వ్యాపారాన్ని దెబ్బతీయడం తూన్న ప్రస్తుతపు ఆర్థిక ఇబ్బందులు ధరల ఒడుదుడుకుల వల్ల నే కాదని యుద్ధానంతరం ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మార్పులే ఇందుకు కారణమని, అంతర్జాతీయగా పరిశీలించి, ఈ ప్రాంతంలోని దేశాలలో, పరుగు పట్టలేక, గిరాకీ లేకపోవడానికి సంబంధించి ముందు పరిణామాలు ఎలా ఉంటాయో ఊహించి చెప్పడం అవసరమని జపాన్ ప్రతినిధి అన్నారు.

భారత ప్రతినిధి శ్రీ మనూభాయ్, వివిధ ప్రాంతాలమధ్య వాణిజ్య సంప్రదింపులు జరపాలనే సూచనను భారతదేశం బలపరుస్తోందన్నారు. అందరూ కలిసి ఈ చర్చలు కొనసాగించాలి. అయితే, విధిగా చర్చల్లో పాల్గొనాలనే నిర్బంధం ఉండకూడదు అని శ్రీ షా అన్నారు.

"బిలోపా సమష్టి విపణిలోని అరుణాచ్యాలు, ఆసియా ప్రాంతం ఆర్థిక వ్యవస్థ ఎంత బలహీనమైనదో గ్రహిస్తాయని సమితి ప్రణాళిక నిబంధనలను పాటిస్తాయని ఆశిస్తున్నాను. బిలోపా సమష్టి విపణి ఒప్పందంవల్ల పరస్పర పరుగుపాయాలుగల కొత్త ప్రాంతం ఒకటి లేర్పాటైందని ఇది ఆసియా దూరప్రాచ్య దేశాల వాణిజ్యాభివృద్ధికి అంతరాయాలు కలిగిస్తున్నదని భారత ప్రభుత్వం భావిస్తోంది" అని శ్రీ షా అన్నారు.

"బిలోపా సమష్టి విపణిలోని అరుణాచ్యాలు, ఆసియా ప్రాంతం ఆర్థిక వ్యవస్థ ఎంత బలహీనమైనదో గ్రహిస్తాయని సమితి ప్రణాళిక నిబంధనలను పాటిస్తాయని ఆశిస్తున్నాను. బిలోపా సమష్టి విపణి ఒప్పందంవల్ల పరస్పర పరుగుపాయాలుగల కొత్త ప్రాంతం ఒకటి లేర్పాటైందని ఇది ఆసియా దూరప్రాచ్య దేశాల వాణిజ్యాభివృద్ధికి అంతరాయాలు కలిగిస్తున్నదని భారత ప్రభుత్వం భావిస్తోంది" అని శ్రీ షా అన్నారు.

కేంద్రానికి చెందిన ఆర్థిక సంస్థలు

ముంద్రా సంస్థల్లో ఉన్న వాటాలు, వాటి విలువ

న్యూఢిల్లీ, మార్చి 8; కేంద్రప్రభుత్వానికి చెందిన ఆర్థిక వ్యాపార సంస్థలు, ముంద్రా సంస్థల్లో ఎంత విలువగల ఎన్ని వాటాలను తీసుకున్నదీ, తెలిపే ఒక జాబితాను ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ యివాళ లోక్ సభకు అందజేశారు.

దీనిప్రకారం భారత స్టేట్ బ్యాంకు, ముంద్రా సంస్థలవాటాలను వేటినీ కొనలేదు. అయినా రు. 188 లక్షలు విలువగల 12,45,790 ముంద్రా వాటాలను స్టేట్ బ్యాంకు తీసుకుంటే పెట్టుకొన్నది. కొదిసారాల క్రింద టక్కు 15 లక్షల 89 వేలు విలువగల 156104 వాటాలను అదనంగా హామీ పెట్టుకొని, బ్యాంకు, రు 75 వేలను అడ్వాన్సు యిచ్చింది. వివిధ బాపతులక్రింద రు కోటి 22 లక్షలు విలువగల 10,81,686 వాటాలను స్టేటు బ్యాంకు తిరస్కరించి అంటే పెటుకొన్నది. అయితే యీ వాటాలక్రింద అడ్వాన్సులనుమాత్రం యివ్వలేదు.

జీవిత భీమా సంస్థ ముంద్రా అన్యోన్యంలోని 17 పెద్ద సంస్థలు 6 చిన్న సంస్థలలో రు 2,1,59,781 విలువ చేసే 13,78,882 వాటాలను తీసుకున్నది.

కొందరికులు పునరావాసానికి సంబంధించిన ఆర్థికవ్యవస్థ కాను యిచ్చిన అడ్వాన్సులక్రింద ఒక సంస్థ(ముంద్రా) కొక్క 20 వాటాలను కొనటు పెటుకొన్నది. ఈ వాటాల విలువ ఎంతేంది తెలియ లేదు.

రాష్ట్రపతి ఇంట్లో స్టోయ్‌కా భోజనం

న్యూఢిల్లీ, మార్చి 8: ఆసియా ప్రధాని శ్రీ స్టోయ్‌కా నేడు రాష్ట్రపతితో కలిసి భోజనం చేశారు.

ఆయన నేడు ఉపరాష్ట్రపతి కలుసుకొని మాట్లాడారు.

ఉదయం రాజఘాట్‌కు వెళ్ళి గాంధీజీ సమాధిని అర్చించారు.

అమెరికా పర్యటనకు సర్వదా అంగీకారం

బాకూ, మార్చి 8: బాకూలో అమెరికాకు సందర్శించవలసిందిగా ఆహ్వానం పంపిన ఆహ్వానాన్ని ఇవా ప్రధాని డా॥ కొ మేనక్రమా అంగీకరించారు.

ట్యూనీషియాలోని ఫ్రెంచి సైన్యాలు

పూర్తిగా వైదొలగాలని బూర్జిబా ప్రకటన

ట్యూనిస్, మార్చి 9: ట్యూనీషియాలోని ఫ్రెంచి సైన్యాలను బిజెర్తా నౌకాసైన్య కేంద్రంలో తిరిగి సమీకరించడానికి ట్యూనీషియా ఇంక అంగీకరించలేదని అధ్యక్షుడు శ్రీ హబీబ్ బూర్జీబా అమెరికా రేడియో కేంద్ర ప్రతినిధితో మున్న రాత్రి చెప్పారు.

ప్రస్తుతం ట్యూనీషియాలోని శిబిరాలలో నిర్బంధించిన ఫ్రెంచి సైన్యాలను దేశంనుంచి ఉపసంహరించేముందు బిజెర్తాలో సమీకరించడానికి ట్యూనీషియా మొదట అంగీకరించినది. కాని ఫ్రెంచి వాయుసేన ప్రకటనలదృష్ట్యా తివి సైన్యాలను ఉపసంహరించే తేలింపు ఫ్రాన్సుకు లేటట్లు స్పష్టమవుతున్నది. ఆకారణం చేత బిజెర్తాలో ఫ్రెంచి సైన్యాల పునస్సమీకరణకు ట్యూనీషియా ఇంక అంగీకరించలేదని శ్రీ బూర్జీబా చెప్పారు. దేశంనుంచి ఫ్రెంచిసైన్యాలు పూర్తి వైదొలగడం ఒక్కటే మార్గమని ఆయన ప్రకటించారు.

(బిజెర్తా నౌకా సైన్యకేంద్రంలో సైన్యాలను ఉంచాలని ఫ్రాన్స్ కోరుతున్నట్లు ప్రధాని శ్రీ ఫెలిక్స్ గెయిలార్డ్ నిన్న ప్రకటించారు.)

అమెరికా, బిటన్‌ల మధ్యవర్తిత్వం సఫలం అవుతుందనే ఆశాభావాన్ని శ్రీ బూర్జీబా వెలిబుచ్చారు.

మధ్యధరా ప్రాంతీయ సంధి సంస్థ నిర్మాణానికి జరిగే ప్రయత్నాలకు ఈ సమస్య సంబంధించలేదని, ఫ్రెంచి సైన్యాలు దేశంనుంచి పూర్తిగా వైదొలగాలని ప్రభుత్వం ఇకముందుకూడా కోరుతుందని సమాచారశాఖ ప్రతినిధి ఒకరు నేటి రాత్రి చెప్పారు.

ఫ్రెంచి ప్రధాని శ్రీ గెయిలార్డ్ నిన్న ఫ్రెంచి జాతీయ శాసనసభలో చేసిన ప్రసంగం దృష్ట్యా ఈ ఉభయ దేశాలమధ్య రాయబారాలు ప్రారంభిక మధ్యే అవకాశం లేదని ఇక్కడివారు చెబుతున్నారు.

జాపాన్‌కు ముడి ఇనుము ఎగుమతి

ఢిల్లీలో చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 9: దిగుమతుల ప్రాతిపదికపై జపాన్‌కు భారతదేశం ముడిఇనుము ఎగుమతిచేసే నిమిత్తం ఈ ఉభయదేశాలు సంయుక్తంగా అమలు పరచే పథకంగురించి జపాన్ ప్రతినిధివర్గం, భారతప్రభుత్వ ప్రతినిధులు నిన్న ఇక్కడ రాయబారాలు ప్రారంభించారు.

పూజీ ఇనుము ఉక్కుసంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్. నాగానోజపాన్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు. జపాన్ ఉక్కు ఉత్పత్తిదారుల ప్రతినిధులు, ఆర్థిక, అంతర్జాతీయ వాణిజ్యశాఖల ప్రతినిధులు జపాన్ ప్రతినిధివర్గంలో ఉన్నారు.

వారితో రాయబారాలు ప్రారంభించిన భారతప్రభుత్వ ప్రతినిధివర్గానికి మంత్రివర్గ కార్యదర్శి శ్రీ ఎమ్. కె. వెల్లోడి నాయకులుగా ఉన్నారు.

పంయుక్త పథకం గురించి భారత ప్రభుత్వంతో చర్చలకు, శాంతికర పరిశీలనకు గతకొలిదిమాసాలలో రెండు ప్రతినిధివర్గాలు జపాన్‌నుంచి భారతదేశానికి రావడం జరిగినది. ఈ పథకం కొత్త గనులు రైలుమార్గాలు లేవుల అభివృద్ధికి అవకాశం కల్పిస్తున్నది.

జపాన్ ప్రతినిధివర్గంవారు తిరుగుప్రయాణ భారత ప్రభుత్వ వాణిజ్య పారిశ్రామిక, ఉక్కుగనులు ఇంధనాలు, రైల్వేలు, ఆర్థికశాఖల ప్రతినిధులతో పథకానికి సంబంధించిన ఆర్థిక విషయాలు గురించి చర్చలు జరిపారు.

ఈ రాయబారాలు వచ్చేవారం అంతకు తీరుతాయి.

జపాన్ ప్రతినిధివర్గానికి శ్రీ వెల్లోడి వ్యాఖ్యానించారు. రాయబారాలు సఫలం కావలసని, సంయుక్తపథకం అమలుకు గాను అమెరికా సహాయానికి ఉభయదేశాలు కలిసి ఈ నెలాఖరిలోగా దరఖాస్తు పెట్టుకోవడం సాధ్యం కావలసని ఆశిస్తున్నట్లు శ్రీ వెల్లోడి చెప్పారు.

జపాన్ ప్రతినిధులు ఈ వారం కేంద్ర వాణిజ్య పారిశ్రామికశాఖమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్‌ను కలుసుకొన్నారు.

2250 లక్షల డాలర్ల అమెరికా ఋణం

సలహా యిచ్చేందుకు ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, మార్చి 9: అమెరికా భారత ప్రభుత్వానికి యిచ్చిన 22 కోట్ల 50 లక్షల డాలర్ల ఋణాన్ని వినియోగించే విషయంలో తగు సూచనలు చేయటానికి గాను, అమెరికా ఎగుమతి-దిగుమతి బ్యాంకు డైరెక్టర్ శ్రీ హోవర్‌కు ఆహ్వానాన్ని పంపినట్లు కేంద్ర ప్రభుత్వం యిక్కడకు చేరుకున్నారు.

ఇంగులో అయిదుగురు సభ్యులున్నారు.

శ్రీ పన్నాల వెంకటసుబ్బరాయ కర్మ పవిత్రోత్సవం ఇంగులో శ్రీయుతులు బ్రదావనం రంగారావుగారు, బొడ్డపల్లి పురుషోత్తం, పరాశరం కృష్ణమూర్తిగార్లు, (పత్రికలు)న్నారు.

వైలుప్రమాదాలు తగ్గేటట్లు నిరంతరంగా కృషి

లోక్ సభలో జగ్జీవన్ రాం హామీ

న్యూఢిల్లీ, మార్చి 8: రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని అభివృద్ధి పరచటంతో బాటు ప్రమాదాలు బాగా తగ్గేటట్లు తగు చర్యలు తీసుకునేందుకు నిరంతరంగా కృషి సాగిస్తామని రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ లోక్ సభలో యివాళ గట్టిగా చెప్పారు.

వచ్చే ఆర్థిక సంవత్సరానికి రైల్వే మండలికి మొత్తం రు 81 లక్షల 19 వేలను మంజూరు చేయటం పై ఏడు గంటలసేపు జరిగిన చర్చకు సమాధానయిస్తూ, మంత్రి పైవిధంగా తెలియజేశారు.

ఈ మొత్తంతోపాటు పరిపాలనాఖర్చు, మరమ్మతులు, నిర్వహణ, సిబ్బంది, కార్మిక సంక్షేమాలకు చెందిన పద్దులను లోక్ సభ ఇవాళే చర్చించింది. వీటిపై సోమవారంవాడు వోటింగు జరుగుతుంది.

ఇవాళ జరిగిన చర్చలో సభ్యులు ముఖ్యంగా కొత్తరైలుమార్గాలనిర్మాణం ప్రయాణీకులకు ఎక్కువ సౌకర్యాలు, రైల్వే ఉద్యోగులలో అవినీతి నిర్మూలన మొదలైన విషయాలపై ప్రసంగించారు.

శ్రీ బ్రజ్ రాజ్ సింగ్ (సోషలిస్టు ఉత్తరప్రదేశ్) మాట్లాడుతూ రైల్వే ఆదాయం పెరుగుతున్నప్పటికీ, వెనుకపడినప్రాంతాల్లో రైలుమార్గాలను వేసే సూచనలు గోచరించటం లేదన్నారు. ఎక్కడెక్కడ క్రొత్తగా రైలు మార్గాలను వేయాలో పరిశీలించేందుకు పార్లమెంటు సభ్యులతో ఒక సంఘాన్ని వేయాలన్నారు.

శ్రీ సి. బంజప్ప (కాం. మద్రాసు): డ్రైవర్లలాంటి సిబ్బంది కిరీర పరిస్థితి, కంటి దృష్టి బాగా ఉన్నదీ లేనిదీ అడపా తడపా పరీక్ష చేయిస్తూ ఉండాలి.

శ్రీ యస్. సి. గుహా: (కమ్యూనిస్టు ప. బెంగాల్): విశాఖపట్నంవద్దనివాగన్లను తయారుచేస్తున్నారనే ప్రవాదం పై విచారణ జరిపించాలి.

శ్రీమతి వేదకుమారి (కాం. ఆంధ్ర): రైల్వే ఆస్పత్రుల్లో సిబ్బంది, రోగులను సరిగా చూడటంలేదు. వాతావరణం పంథించే తీవ్రపరిస్థితులకు తిటుకు చేటట్లు రైల్వేపనివారికి ఎక్కువ పరుపాయాలను సమకూర్చాలి.

శ్రీ బి. అంజనప్ప (కాం. ఆంధ్ర): రెండవ తరగతి పెట్టెలను రద్దుచేసి, వాటిని మూడవతరగతి పెట్టెలక్రింద మార్చు పీ, రద్దీకొంతి తగ్గి పరుపాయంగా ఉంటుంది.

చర్చకు రైల్వేమంత్రి సమాధానం యిస్తూ, సభ్యులు కోరిన ప్రకారం క్రొత్తమార్గాలను వేయటానికి రైల్వేల పాధన సంపత్తి అభివృద్ధి చెందాలన్నారు. ఇప్పుడు టికెట్ కొటాయిస్తున్న మొత్తం మన కిటి పనులకే చాలటం లేదన్నారు.

బాలుగవర్గ రేటి ఉద్యోగులకు అదనపు పరుపాయాలను కల్పించటంలో, యీ అంశాన్ని విచారించిన సంఘం తన నివేదికను సమర్పించటంతో దీనిని పరిశీలించి, అమలుజరిగేటట్లు చూస్తామన్నారు. ఈ నివేదిక యీ నెలలోనే అందుతుందన్నారు.

రైళ్లలో రద్దీని తగ్గించేందుకు ఆ వేళ చర్యలు తీసుకున్నామని శ్రీ జగ్‌జీవన్ రామ్ తెలిపారు.

రైల్వే వస్తుసామగ్రి కొనుగోలు

సరాసరి రాయబారాలవల్ల మిగులు: మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 9: రైల్వేలకు కావలసిన వస్తుసామగ్రిని పౌనిక ఏజంటలనుంచి కొనేస్థానే, వారి ద్వారా తెప్పించటంకంటె, విదేశాలకు రాయబారాలనుపంపి, అక్కడే కొంటే బాగా మిగులు కనిపించిందని రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ లోక్ సభలో చెప్పారు. ఈ కొనుగోలులో సరాసరి కొనుగోలుద్వారా, ఏడేడుమిలియన్ రూపాయలదాకా మిగులు కలిగినట్లన్నారు.

రైల్వేశాఖ యిప్పుడు అనుసరిస్తున్న యీ టెండర్ల పద్ధతికి వ్యతిరేకత, అవసరమైన సామగ్రిని ఎక్కువభాగం విదేశాలనుంచే సరాసరి తెప్పిస్తుందని మంత్రి తెలియజేశారు.

రైల్వే వస్తుసామగ్రిని రాయబారాల ద్వారా విదేశాలనుంచి యిగిపల తెప్పించటంవల్ల మిగులు ఎంతతేలిందని శ్రీ ఫిరోజ్ గాంధీ ప్రశ్నించగా, రైల్వే మంత్రి పైవిధంగా చెప్పారు.

శ్రీ హెచ్. సి. మూర్తుర్ అడిగిన మరోప్రశ్నకు మంత్రి జవాబుచెపుతూ గత మూడు సంవత్సరాలలోను, రెండు రైల్వేఉద్యోగుల బృందాలను విదేశాలకు పంపించగా ఒక జట్టుకు 34 కోట్లు విలువగల ఉక్కు, ఇనుమును, రెండవది దాదాపు రు 6కోట్ల విలువగల కలపను కొన్నామని తెలిపారు. సీపర్లకోసం కలపను బర్మానుంచి కొనటం జరిగింది.

రవాణాచార్జీల విచారణ సంఘం సిఫార్సులు

రైల్వే రవాణాచార్జీల విచారణ సంఘం చేసిన సిఫార్సులపై ప్రభుత్వం నిర్ణయాన్ని యీ సమావేశంలో చేపట్టేపామని రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ యివాళ లోక్ సభలో హామీ యిచ్చారు.

ఈ సంఘం సమర్పించిన నివేదికను రైల్వేమండలి రైల్వేశాఖ పరిశీలిస్తున్నాయని, శ్రీ డి. పి. శర్మ వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

ఈ సిఫార్సులను అమలుజరపటానికి కాలపరిమితి చేయవలసిన అవసరాలేదు అని తాము భావించటంలేదని శ్రీ బి. ఆర్. మూర్తి మంత్రి తెలియజేశారు.

మండల సంఘాలు

దెబ్బతీ పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యుల గోష్ఠి

న్యూఢిల్లీ, మార్చి 9: కాంగ్రెస్ సంస్థను ముఖ్యంగా మండల కాంగ్రెస్ సంఘాలు చైతన్యంతో పనిచేసేటట్లు తగు చర్యలు తీసుకోనే అంశంపై పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ కలుసుకొని రహస్యంగా చర్చలు జరిపారు.

పార్లమెంటు కాంగ్రెసు సభ్యులు ముఖాముఖీలను త్రోసిపుచ్చి నిర్మాణాత్మక కృషికి ఎక్కువ కాలాన్ని వినియోగించాలని శ్రీ ఢేబర్ కోరినట్లు తెలుస్తున్నది.

సభ్యులు తమతమ నియోజక వర్గాలలో నెలకు కనీసం వారం రోజులైనా ఈ విధంగా కృషి చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు చెప్పారు.

తమ ప్రాంతాల్లోని వివిధ పాంథిక కార్యకలాపాలలో కలిసిమెలిసి తిరుగుతూ ప్రజలతో పన్నిహితంగా వుండాలనీ, పార్టీకి ఆయువు పట్టులాంటి మండల కాంగ్రెసు సంఘాలను నిర్మాణమైన ప్రాతిపదికపై వ్యవస్థీకరించాలనీ కాంగ్రెసు అధ్యక్షుడు సూచించారు.

కాంగ్రెసు సంస్థను పునర్జీవింపజేసే విషయంలో కొన్ని నిర్దుష్టమైన చర్యలను గూర్చాలించటంకోసం శ్రీ ఢేబర్ త్వరలో ప్రధాన కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తారని తెలుస్తున్నది.

ఒంగోలు బట్టల వ్యాపారస్తుల సంఘం

ఒంగోలు, మార్చి 7: పట్టణ బట్టల వ్యాపారస్తుల సంఘమహాసభ నిన్న జరిగింది. గడిచిన కార్యవర్గానికి తిరుగు సభ్యులు ఎన్నికయ్యారు: అధ్యక్షుడు-శ్రీ జి. సుబ్బారాయుడు; ఉపాధ్యక్షుడు-శ్రీ టి. శ్రీరాములు; సంయుక్త కార్యదర్శి-శ్రీ వి. కోటయ్య; కోశాధికారి-శ్రీ కె. మానుమంతరావు; కార్యవర్గ సభ్యులు-శ్రీయుతులు వి. వల్లభదాసు, కె. సుబ్బారావు, ఎ. ఆర్. సుబ్బారావు, పి. పద్మాశ్వర్, పి.లక్ష్మయ్య, జి. రామయ్య. (స్వ వి.)

సుకర్నో, హట్టాల చర్చల వైఫల్యం

ఇండోనేసియా వార్తాపత్రిక సూచన

జకార్తా, మార్చి 9: ఇండోనేసియా రిపబ్లిక్‌లో ఐకమత్యాన్ని పునరుద్ధరించే లక్ష్యంతో అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో, మాజీ అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ హట్టాలు జరిపిన చర్చలు విఫలమైనవని నామపత్రిక వార్తాపత్రిక 'బెనెలాన్ కెమూర్' నిన్న ప్రకటించినది.

డాక్టర్ హట్టాను ఇండోనేసియా ప్రధానమంత్రిగానియమించాలని కేంద్ర సుమత్రాలోని విద్రోహుల ప్రభుత్వం కోరుతున్నది. విద్రోహులు అందరి అపరాధాలు మన్నించినట్లయితే డాక్టర్ సుకర్నోతో కలిసి ఇండోనేసియాకు నాయకత్వంవహించడానికి సిద్ధంగా ఉన్నట్లు డాక్టర్ హట్టా అధ్యక్షునితో చెప్పారని ఈ పత్రిక వివరించినది.

మంత్రులతోను, సాయుధ బలాల అధిపతులతోను సంప్రతింపులు జరిపిన తరువాతి డాక్టర్ హట్టా కోరికలు అంగీకరించడానికి వీలు లేదని అధ్యక్షుడు నిర్ణయించారనికూడా ఈ పత్రిక ప్రకటించినది.

జోగ్యకార్తా సుల్తాను హామెంకూ అమెరికా దర్శించి నేడు ఇక్కడికి తిరిగి వచ్చారు. డాక్టర్ సుకర్నో నాయకత్వంక్రింద ఉన్న కేంద్ర ప్రభుత్వంలో సుల్తాన్ హామెంకూకూడా ఉండాలని విద్రోహుల ప్రభుత్వం కోరుతున్నది.

"వార్తాపత్రికలు ప్రచురిస్తున్న వివరాలుమాత్రమే నాకు తెలుసు. అందుచేత దేశంలోని ప్రస్తుత పరిస్థితిగురించి నేను ఏమీ చెప్పలే"నని సుల్తాన్ హామెంకూ పత్రికా విలేఖరులతో చెప్పారు.

సుమత్రాపై దాడికి సన్నాహాలు

సింగపూర్, మార్చి 8: కేంద్ర సుమత్రాపై, ఉత్తర సెలెబిస్‌పై దాడికి జకార్తాలోని సాయుధ బలాల అధిపతులు సన్నాహాలు చేస్తున్నారని విద్రోహుల ప్రభుత్వంలో విదేశాంగమంత్రిగా ఉన్న లెఫ్టినెంట్ కర్నల్ మౌలుద్దీన్ సింబలాన్ నేటిరాత్రి ప్రకటించారు. ఆయన ప్రసంగాన్ని పాడాంగ్ రేడియో ప్రసారంచేసినది. త్వరలోనే సుమత్రాలో సైన్యాలు దింపనున్నట్లు ఇండోనేసియా ప్రభుత్వం చెదరించినదని పాడాంగ్ రేడియో సూచించినది.

దండయాత్రకుగాను సైనికులను, యుద్ధపరికరాలను అప్పుడే జకార్తా నుండి పంపారనికూడా ఆయన సూచించారు. ఆగ్నేయాసియా సంధి సంస్థ సహాయం పొందడానికి విద్రోహులు ప్రయత్నిస్తున్నారంటూ వచ్చిన వార్తలను కర్నల్ సింబలాన్ ఖండించారు.

భారతీయుల తడ్డాటు

న్యూఢిల్లీ, మార్చి 8: ఇండోనేసియా ప్రజలు ఈవాడు సాగిస్తున్న పోరాటంలో వారికి నైతికంగా భారతీయులతోడ్పాటు ఉన్నదని పునరుద్ఘాటిస్తూ విదేశాంగ వ్యవహారాల భారతీయసంఘం యీజమాన్యాన గతరాత్రి ఇక్కడ జరిగిన సమావేశంలో తీర్మానించారు. ఇండోనేసియాలో ఐకమత్యం విచ్ఛేదం చేయడానికి హింసాకాండ జరిగేటట్లు చూడడానికి స్వలాభాపేక్ష గలవు చేస్తున్న ప్రయత్నాలను, ఇండోనేసియా అంతరంగిక వ్యవహారాలలో విదేశాలజోక్యాన్ని నిరోధించడానికి ఇండోనేసియా ప్రజలు ఈ వాడు పోరాటం సాగిస్తున్నారని ఆ తీర్మానంలో ఉన్నది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ హెచ్. సి. దాసప్ప సమావేశానికి అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు ఎన్. ఆర్. మల్కాని, జె. ఆల్వా, రణ్‌వీర్ సింగ్, రఘువీర్ సింగ్, కె. పి. శర్మ, ఆచార్ హార్వానీ ప్రసంగించారు.

(శ్రీ జి. సుబ్బారాయుడు; ఈ పాత్రధారులు-శ్రీ వి. వి. పున్నయ్య; కార్యదర్శి-శ్రీ టి. శ్రీరాములు; సంయుక్త కార్యదర్శి-శ్రీ వి. కోటయ్య; కోశాధికారి-శ్రీ కె. మానుమంతరావు; కార్యవర్గ సభ్యులు-శ్రీయుతులు వి. వల్లభదాసు, కె. సుబ్బారావు, ఎ. ఆర్. సుబ్బారావు, పి. పద్మాశ్వర్, పి.లక్ష్మయ్య, జి. రామయ్య. (స్వ వి.)

ప్రపంచ శాంతి సాధన చర్యలు

ప్రధాని నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, మార్చి 8: అంతర్జాతీయ వ్యవహారాలలో ప్రజలు బహు కష్టాలను, బహు ప్రమాదాలను ఎదుర్కొంటూ వున్నా, ప్రపంచం నెమ్మదిగా శాంతిమార్గంలో పడుతోందని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు రుమేనియా ప్రధానమంత్రి శ్రీ చివుస్తోయ్‌కా గౌరవార్థం జరిగినవిందులో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా అన్నారు: శాంతిమార్గాన్ని అనుసరించక వేరే మార్గం లేదని ఇప్పుడిప్పుడు అంతా గ్రహిస్తున్నారు. ఎప్పుడూ యుద్ధాన్ని ముందుపెట్టుకుకూర్చుంటే, అందువల్ల పని జరగదనికూడా తెలియంటూ వున్న వాళ్ళంతా ఇప్పుడిప్పుడు అర్థం చేసుకుంటున్నారు.

"అదీకాక ప్రపంచంలో ఈరికి ఉద్రేకాలను తగ్గించడం అంటూ పెట్టుకున్నంతమాత్రంచేత లాభం లేదు. ఈ ఉద్రేకాలను పూర్తిగా తొలగజేసేందుకు పనిచెయ్యాలి. ముఖ్యంగా జనభాగం మూర్తిలు చెయ్యాలి. ఇందుకు ముందుగా జరగబలసిన పని అణ్వస్త్ర యుద్ధం అంటూ రాకుండా చేసుకోవడం: అతిర్వాతి, అణ్వస్త్రాలను పూర్తిగా నిషేధించి వెయ్యాలి. ప్రస్తుతం ప్రపంచంలో యుద్ధం అంటే అపక్తిలేని దేశాలు కొన్ని వున్నాయి. క్రమంగా ఆ దేశాల సంఖ్య పెరిగేటట్లు కూడా చూడవలసి వుంది. ఎందుచేతనంటే, ఇటువంటి స్వతంత్ర దేశాలే లేకపోతే, ప్రపంచంలో నిలయమే జరిగిపోతుంది. అందుకోసమే, భారతదేశం సైనిక కూటాల్లో చేరకుండా విడిగా వుంటూ, ఉదాసీనతకు ప్రపంచ శాంతికి దోహదాన్ని చేకూరుస్తున్నది."

శాంతి సహజీవనాలకు భారతదేశం కృషి

రుమేనియా ప్రధానమంత్రి శ్రీ స్టోయ్‌కా మాట్లాడుతూ ఇల్లాఅన్నారు: భారతదేశం శాంతికోసం, శాంతియుత సహజీవనంకోసం చేస్తున్న కృషి రుమేనియాలో అందరి ఆసక్తికి గురి అవుతూనే వుంది. అట్లాగే భారతదేశం ఆర్థికరంగంలోను, సాంస్కృతిక రంగంలోను, సాధిస్తున్న ఘన కార్యాలనుగూడా రుమేనియనులు మెచ్చుకుంటున్నారు."

ఈ విందుకు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, కేంద్రప్రభుత్వమంత్రులు నూంట్ బాటన్ పతి, లోక్ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు, శ్రీమతి ఇందిరాగాంధీ, వివిధదేశాల రాయబారులు, పార్లమెంటు సభ్యులు, పెద్ద ఉద్యోగులు అంతా హాజరైనారు.

స్వల్పాదాయాల వారికి గృహాలు

మంత్రి భగవంతరావుచే ఏలూరులో శంకుస్థాపన

ఏలూరు, మార్చి 8: ప్రభుత్వ సహాయంతో పురపాలకసంఘం స్వల్పాదాయాలవారికోసం పట్టణంలో నిర్మింపనున్న గృహాలకు నిన్న ఉదయం సేవాదాయశాఖమంత్రి శ్రీ ఎ. భగవంతరావు శంకుస్థాపన చేశారు.

శ్రీ భగవంతరావుతోపాటు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పట్టాభిరామారావు, ఆంధ్రప్రభ సంపాదకుడు శ్రీ వారా వెంకటేశ్వరరావుకూడా ఇక్కడకు వచ్చారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ డి. వెంకట్రావు, శ్రీయుతులు ఎం. రంగయ్య, కృష్ణమాచారం, ఎ. బాబిసీదు, వి. వెంకటనారాయణ ప్రభృతులు వారికి స్వాగతంచెప్పారు. పురపాలకసంఘం ఆధ్వర్యాన మంత్రులిద్దరకు పౌరసన్మానం జరిగింది.

తిరుపతి గాంధీనగరంలో స్వల్పాదాయాలవారికోసం నిర్మింపనున్న గృహాలకు శంకుస్థాపన చేయవలసిందని శ్రీ వెంకట్రావు, మంత్రి భగవంతరావును కోరారు. శ్రీ భగవంతరావు నిర్మాణాలకు శంకుస్థాపన జరిపి, పురపాలక సంఘాల ఆధ్వర్యాలను నిలదీసారు. స్థానికంగా కావలసిన పనులను పురపాలకసంఘాలే నిర్వహించటం అవసరమనీ, అనిధంగా చేసినట్లయితే కేంద్రప్రభుత్వం పెద్ద పాత్రకల్పుల నిర్మాణం పట్ల ఎక్కువ శ్రద్ధవహించే అవకాశం కలుగుతుందనీ, అప్పుడు రాష్ట్రప్రభుత్వం కేవలం తమపాలు కార్యాలయంగా పనిచేస్తుందనీ శ్రీ భగవంతరావు చెప్పారు. ఈ పట్టణంలో ప్రస్తుతం స్వల్పాదాయాల వారికోసం 15 ఇండ్లు నిర్మించవలసినవనీ, ఒక్కొక్క ఇంటికి 6800 ఖర్చు కావలదనీ, ప్రభుత్వం ఈ నిర్మాణాలకోసం రు 42 వేలు మంజూరు చేసిందనీ పురపాలక సంఘాధ్యక్షుడు తెల్పారు.

శ్రీ పట్టాభి రామారావు ఉపన్యసిస్తూ ఎలక్షన్లతోపాటు పట్టణాలకూడా అభివృద్ధిచెందేందుకు అవకాశమనీ, అప్పుడే పట్టణాలందు ప్రజలు పట్టణాలకు బలవరాబడుతున్నదనీ చెప్పారు. (స్వ. వి.)

ప్రమాద రక్షణకు ప్రశస్తమైనది భీమా

ప్రతిరోజు ప్రమాదం జరుగుతుంది, ఏ తరుణం ఎలా ఉంటుందో తెలియని ఈ దినాలలో
* అగ్ని * మోటార్ కారు * కార్మిక నష్టపరిహారం
* నౌక * ఫిడిలిటీ గ్యారంటీ * మొదలైన భీమాలకు
—మీతో సంప్రదించండి;—

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్ జనరల్ ఇన్సుర